నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం అక్టోబర్ 15, 2023 www.navatelangana.com

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని గురుకుల అధికారి ఆఫీసర్ మాధవిదేవి, క్రీడల ఇంచార్జీ రమణ అన్నారు. పర్వతగిరి ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో శుక్రవారం నుండి 7వ జోనల్‌స్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ క్రీడాపోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించే క్రియతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. కాగా ఈపోటీలలో వరంగల్, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని 15పాఠశాలల నుంచి 550 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ ఇంచార్జీ డీఎస్.వెంకన్న, ప్రిన్సిపాల్ మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పోలీసు కమిషనర్‌ను కలిసిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూను వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కలెక్టర్లు వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు వచ్చి పోలీసు కమిషనర్ కు పూలమొక్కనందించి మర్యాదపూర్వ కంగా కలిశారు. పోలీసు కమిషనర్‌కు కలెక్టర్‌హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం కృషి చేయాలని పోలీసు కమిషనర్ కోరారు.

ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్న ఆరూరి

- సర్పంచ్‌ల ఇళ్లపై ఫ్లైయింగ్ స్క్వాడ్ దాడి
- టిఫిన్‌బాక్స్‌లు, బ్యాగ్‌లు, వాటర్‌బాటిల్స్ స్వాధీనం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ ప్రజలను పలు ప్రలోభాలకు గురిచేస్తున్నాడు. మండలంలోని తురుకల సోమవారం, చింతనెక్కొండ, గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచుల ఇండ్లలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి ఆరూరి రమేష్ ఫోటోతో ఉన్నడప్పులు, వాటర్ బాటిల్స్,లంచ్ బాక్స్ లకు సంబంధించి బ్యాగ్స్ నిలువ చేశారని పక్కా సమాచారం మేరకు ఎలక్షన్ స్పెషల్ ఫ్లయింగ్ స్కాడ్ అధికారులు శుక్రవారం రాత్రి, శనివారం వేర్వేరుగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో మండలం లోని తురుకల సోమారంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ భర్త రాపాక రేణుక భర్త నాగయ్య ఇంట్లో 180 వాటర్ బాటిల్స్, 280 బ్యాగ్స్ స్వాధీనం చేసుకొని సర్పంచ్ రేణుకతో పాటు భర్త నాగయ్యపై కేసు నమోదు నిమిత్తం పర్వతగిరి పోలీసులకు అప్పగించినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ బాబురావు తెలిపారు. అలాగే చింత నెక్కొండ లోస్థానిక సర్పంచ్ గటిక సుష్మామహేష్ ఇంట్లో ఎలక్షన్‌స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లు శనివారం దాడులు నిర్వహించి బీ ఆర్ఎస్‌కు చెందిన 40డప్పులు, 79 బ్యాగ్స్, 75 బాటిల్స్, 72 టిఫిన్స్ బాక్సులను స్వాధీనం చేసుకుని పర్వతగిరి పోలీసులకు అప్పగించినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ సురేష్ తెలిపారు. పార్టీ పేరుతో ఉన్న వస్తువులను ఎవరి ఇండ్లలో నైనా నిల్వ ఉంచుకుంటే ఎలక్షన్ కోడ్ సంబంధించి కేసులు నమోదు చేస్తామని సంబంధిత అధికారులు హెచ్చరించారు. కాగా కల్లెడ లో సైతం దొమ్మటి రాజు ఇంట్లో 16 బ్యాగులను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.ఇలాగే మండలం లోని ఆయా గ్రామాల్లో ముఖ్య నాయకుల ఇండ్లల్లో రహస్యంగా ఉంచి పంపిణీ చేస్తున్నారని మండల ప్రజలు బాహాటంగానే అనుకుంటున్నారు.

రైలుఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మట్టెవాడ

రైలు పట్టాలు దాటే క్రమంలో రైలు ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన వరంగల్ రైల్వేస్టేషన్-ధర్మారం మధ్యన రైల్వే ట్రాక్‌పై శనివారం జరిగింది. రైల్వే పోలీసులు అందించిన వివరాల మేరకు దుగ్గొండి మండలం బలవంతపురంకు చెందిన గొర్రెల కాపరి సంగనబోయిన ఈదయ్య (56) ధర్మారంలో తన కొడుకు వద్ద ఉంటూ అదే గ్రామంలోని ఓ వ్యక్తి వద్ద జీతం ఉంటున్నాడు. మృతుడు కిలోమీటర్ 382/13-11 చింతలపల్లి వరంగల్ రైల్వే స్టేషన్ ధర్మారం గ్రామ సమీపాన రైలు పట్టాలు దాటుతుండగా ఆఫ్‌లైన్‌పై వెళ్ళు గుర్తుతెలియని రైలుబండి ప్రమాదవశాత్తు ఢీ కొనడం వలన తల పగిలి తీవ్ర రక్తస్రావంతో రైల్వే ట్రాక్ మధ్యనపడి అక్కడికక్కడే మృతిచెందాడు. శవ పంచానామా చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే రేపటి(సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది శాసన సభ ఎన్ని కలు నిర్వ హించే విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నామని ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.

వాహనాల తనిఖీల్లో రూ.5.58 లక్షలు స్వాధీనం



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని జాతీయ రహదారి న ర్సం పేట-వరంగల్ ఊకల్ క్రాస్‌రోడ్ వద్ద సీపీ ఆ దేశాల మేరకు వాహనా ల తనిఖీలు నిర్వహిస్తుండగా దుగ్గొం డి మండ లం గిర్నిబావికి చెందిన గుండేటి ప్రసాద్ వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా వున్న రూ. 5.58401లక్షల రూపాయలు సీజ్ చేయ్యడం జరిగిందని, ప్రసాద్ ని గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని సీఐ రామకృష్ణ తెలిపారు,ఇయన వెంట ఎస్సై వెంకన్న,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

బాధితునికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు లక్క నర్సింగం కొద్దిరోజుల క్రితం రోడ్ ప్రమాదంలో రెండో కాలు కోల్పోయి మంచానికి పరిమితమయ్యాడు. శనివారం నర్సింగం కుటుంబానికి ఉబుంటు సేవాసంస్థ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ మోగాసాని నాగదేవతసంపత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉబుంటు సేవ సంస్థ ప్రతినిధి కర్ణకంటి రామ్మూర్తి, కొత్తగట్టు కోటేశ్వర్, శిరీష, బాబురావు, మండల శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి 'పొన్నాల'...?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ పీసీసీచీఫ్ పొన్నాల లక్ష్మయ్యను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. 'పొన్నాల' పార్టీలో చేరడానికి సానుకూలంగా వున్నట్లు కూడా ప్రచారం జరుగుతుంది. తన అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు 'పొన్నాల' తెలిపినట్టు సమాచారం. ఏదేమైనా 'పొన్నాల' కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేయడం ఆకస్మికంగా జరిగినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. 'పొన్నాల' బీఆర్ఎస్‌లో చేరడమనేది ఖాయమైనట్టుగానే ప్రచారం జరుగుతుంది. జనగామ నియోజకవర్గంలో ఎంత మంది ఆయన అనుచరులు 'పొన్నాల' వెంట బీఆర్ఎస్‌లో చేరుతారనేది ఖరారు కాకపోయినా, 'పొన్నాల' పార్టీ మార్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి కేటీఆర్, 'పొన్నాల'కు ఏంహామి ఇచ్చారన్న విషయం సైతం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో బీసీ నేతలకు అవకాశాలివ్వరని 'పొన్నాల' చేసిన విమర్శలు తమకు లాభిస్తుందని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తుంది. కాంగ్రెస్ పార్టీ బీసీలను పట్టించుకోలేదని విమర్శలు ఎక్కుపెట్టడంలో భాగంగానే 'పొన్నాల'ను బీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నేతగా, పీసీసీ మాజీచీఫ్‌గా పనిచేసిన పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లో చేరడానికి రంగం సిద్ధమైనట్లు బలంగా ప్రచారం జరుగుతుంది. ఇందుకు సాక్షాత్తు మంత్రి కేటీఆర్ 'పొన్నాల' ఇంటికి స్వయంగా రావడంతో ఇక అధికారిక ప్రకటనే తరువాయిగా మారింది. ఈనెల 16న సీఎం కేసీఆర్ జనగామ జిల్లా కేంద్రానికి రానున్నారు. ఈ సందర్భంగా జరుగనున్న బహిరంగ సభలోనే సీఎం సమక్షంలో 'పొన్నాల'ను పార్టీలో చేర్చుకోవ డానికి ప్రణాళిక రచించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికి బీసీ కార్డును ఉపయోగించుకోవడంలో భాగంగానే 'పొన్నాల'ను పార్టీలోకి బీఆర్ఎస్ నాయకత్వం చేర్చుకుంటుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. 'పొన్నాల' వెంట ఎంత మంది బీఆర్ఎస్‌లో చేరుతారనే విషయం త్వరలోనే తేలనుంది. ఇదిలావుంటే 'పొన్నాల' కాంగ్రెస్‌కు రాజీనామా చేయడంతో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ నేతలు ఎవరూ 'పొన్నాల' వెంట వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

అనుచరులతో మంతనాలు ....

'పొన్నాల' పోవడం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని సైతం 'కొమ్మూరి' వర్గం నేతలు ప్రచారం చేస్తున్నారు.

బీసీ కార్డు ప్రచారానికే..

'పొన్నాల'ను పార్టీలో చేర్చుకొని బిఆర్ఎస్ బిసి కార్డును ప్రచారంలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ బిసిలను బలిపశువులను చేస్తుందని 'పొన్నాల' చేసిన విమర్శలనే ప్రచారంలోకి తేవడానికి బీఆర్ఎస్ నాయకత్వం సమాయత్తమవుతుంది. 'పొన్నాల' రాజీనామా లేఖలో బీఆర్ఎస్ ఒకవైపు సామాజిక సమీకరణలతో పదవులు ఇస్తుండగా, కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయానికి పాతర వేస్తుందని ఘాటుగా విమర్శించారు. ఈ విమర్శలు బిఆర్ఎస్‌కు ఎన్నికల ప్రచారంలో ఉపయోగపడనుండడంతో ఆ దిశగా బిఆర్ఎస్ పావులు కదిపింది.

తాజాగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు పెరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం కలిసొచ్చే అంశమని భావించడం వల్లే స్వయంగా మంత్రి కేటీఆర్, 'పొన్నాల' ఇంటికి వెళ్లిమరీ పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి కేటీఆరే స్వయంగా ఆహ్వానించడంతో ఇక 'పొన్నాల' బిఆర్ఎస్‌లో చేరినట్టేనని స్పష్టమవుతుంది. అధికారిక ప్రకటనే వెలువడాల్సి వుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

కౌంటర్ ప్రచారంలో 'కొమ్మూరి'

'పొన్నాల' బిఆర్ఎస్‌లో చేరడం దాదాపు ఖరారు కావడంతో జనగామ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నేతలు ఎవరూ ఆయన వెంట బిఆర్ఎస్‌లోకి వెళ్లకుండా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 'పొన్నాల' పార్టీ మారడం వల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టమేం లేదని ఇప్పటికే 'కొమ్మూరి' వర్గం ప్రచారం చేయడం గమనార్హం. ఇప్పటి వరకు 'పొన్నాల'తో వున్న నేతలు కాంగ్రెస్‌లోనే వుంటారా ? లేక ఆయన వెంట బిఆర్ఎస్‌లోకి వెళ్తారా ? అన్నది తేలాల్సి వుంది. ఇదిలావుంటే 'పొన్నాల' అనుచరులతో 'కొమ్మూరి' సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఏదేమైనా స్థానిక నేతలు చెక్కు చెదరకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. 'పొన్నాల' పార్టీకి రాజీనామా చేయడంతో 'కొమ్మూరి' వర్గం ధీమాగా వుంది.

16న బీఆర్ఎస్‌లో చేరే అవకాశం..

ఈనెల 16వ తేదీన జనగామలో జరిగే బిఆర్ఎస్ బహిరంగసభలో సీఎం కేసీఆర్ సమక్షంలో 'పొన్నాల' బిఆర్ఎస్‌లో చేరే అవకాశముంది. ఆయనతో తన అనుచరులను కూడా తనతోపాటు బిఆర్ఎస్‌లోకి తీసుకువెళ్లడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. 'పొన్నాల' ప్రభావం జనగామ నియోజకవర్గంలో ఏ మేరకు వుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ విషయంలో 'పొన్నాల' తనతోపాటు తన అనుచరులందరినీ బిఆర్ఎస్‌లోకి తీసుకువెళ్లడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుండడంతో 'కొమ్మూరి' వర్గం అప్రమత్తమైంది. ఏదేమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నేత 'పొన్నాల' పార్టీకి రాజీనామా చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

కాంగ్రెస్ పార్టీ మొదటి జాబితా విడుదలయ్యాక పలువురు నేతలు పార్టీ వీడే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతుంది.

వైభవంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ
- తొమ్మిది రోజులపాటు మహిళల ఆటపాటలతో సందడి
- ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుబతుకమ్మతో పరిసమాప్తి
- ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పూల జాతర వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

పూల పండుగరానే వచ్చింది. తెలంగాణలో మహిళలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగలో ప్రధానమైనది బతుకమ్మ. తెలంగాణ సాంస్కృతి సంప్రదా యాలకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ పండుగలో ఇమిడి ఉంటుంది. తొమ్మిది రోజులపాటు జరుపుకునే ఈపండుగను తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర పండుగగా ప్రకటించారు. దసరాకు ముందుగా వచ్చే ఈ పండుగను గౌరీ పండుగ, పూల పండుగగా పిలుస్తారు. మహాలయ అమావాస్య రోజు అయిన శనివారం మొదలైన ఈ పూల జాతర సద్దుల పండుగతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయి.

మహాలయ అమావాస్య నుండి ప్రారంభమై దుర్గాష్టమి వరకు సాగే ఈ బతుకమ్మ వేడుకలకు ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత కలిగి ఉంటుంది. మహిళలందరూ ఎదురుచూసే ఈ పండుగ తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకం.. ప్రకతిని ఆరాధించే ఈ పూల పండుగ ఖండాంతరాన విస్తరించి తెలంగాణ ప్రజల సంస్కృతి వైభవాన్ని చాటి చెబుతుంది. నేలకు-నీళ్లకు, అడుగుకు-నుడుగుకూ ఉన్న సహజ సంబంధాన్ని చాటిచెబుతూ.. ఆడబిడ్డల ఆత్మీయతల మధురిమలను పంచే మానవ సంబంధాల సారాంశమే బతుకమ్మ పండుగ.

రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, అమ్మను ప్రస న్నం చేసుకోవడానికి మహిళలు పాడే ఉయ్యాల పాటలు, వివిధ రకాల పదార్థాల తో రుచికరంగా తయారు చేసే నైవేద్యాలు.. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు తొలి రోజు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఊరు వాడల్లో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో మహిళలు, యువతులు ముస్తాబై రకరకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను చేత బూని వీధుల గుండా శోభాయమానంగా ఆలయాలకు తరలి వెళ్లారు. బతుకమ్మలను ఒకచోట ఉంచి "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.." వంటి బతుకమ్మ ఆటపాటలతో ఆనందోత్సాహాలతో సందడి చేశారు. వెంట తెచ్చుకున్న పిండి,



పప్పుచక్కర పదార్థాలు, గౌరమ్మ పసుపు కుంకుమలను పరస్పరం వాయినాలు ఇచ్చుకుని మహిళలు ఉత్సాహంగా ఇళ్లకు చేరుకున్నారు. కాగా, బతుకమ్మ సంబరాలు జరిగే ఆలయాల వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా జరుపుకునేలా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

ఊరురా బతుకమ్మ సంబరాలు ప్రారంభం

నెక్కొండ : ప్రకతిలోని పువ్వులనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగలో భాగంగా మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు అట్టహసంగా ప్రారంభమయ్యాయి. మహిళలు, చిన్నారులు చిన్న పెద్ద తేడాలేకుండా బతుకమ్మలను రంగురంగుల పువ్వులతోఅలంకరించి గ్రామాల్లోని దేవాలయం వద్దకు వెళ్లి ఆటపాటలతో నత్యాలతో ఆడి పాడి సందడి చేశారు. బతుకమ్మల వద్ద పాటలతో కోలాట చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకున్నారు. బతుకమ్మ సంబురాలతో ప్రత్యేక పండుగ శోభ సంతరించుకుంటుంది. ప్రకతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వ వ్యాప్తంగా తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ, మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని ప్రకతిమాత, దర్గమత అశిషులు ప్రజలందరికీ మహిళలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెక్కొండతో పాటు ఆయా గ్రామాల్లో దేవాలయాల వద్దవిద్యుత్ లైట్లు, అలంకరణ దీపాలను గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. నెక్కొండలో సర్పంచ్ యమునారంజిత్‌రెడ్డి మహిళలతో ఆడి పాడారు.



పర్వతగిరి : మండలం లోని ఏనుగల్, చింత నెక్కొండ గ్రామాల్లో శనివారం తొలి రోజు ఆలయాల వద్ద అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఆయా గ్రామాల ఆడపడుచులు బతుకమ్మ పాటలు పాడుకుంటూ నత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు.

బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి

సంగెం : మండలంలోని మొంద్రాయి గ్రామంలో బతుకమ్మ వేడుకల అంబరాన్నంటాయి.ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పాల్గొని మహిళలతో బతుకమ్మ ఆడిపాడారు. నేడు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో ఘనంగా జరుపుకొనే పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.మన ఆడబిడ్డల ఆత్మీయ సంగమం, తెలంగాణ ఆత్మగౌరవ సంబరం బతుకమ్మ అన్నారు.సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి,ఎంపీటీసీలు గుగులోత్ వీరమ్మ, బొమ్మ పావని,కొనకటి రాణి,ప్రజాప్రతినిధులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలో ....

మండల పరిధిలోని 24 గ్రామాలలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తిరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆయా గ్రామాలలోని ఆలయ ప్రాంగణాలలో బతుకమ్మ ఆటలు ఆడారు. డిజె సాంగ్స్ నడుమ కోలాటాలు ఆడారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. శాయంపేట గ్రామంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయాలలో ఆలయ కమిటీ చైర్మన్లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి లు హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

అంబేద్కర్ ఆశయాలు ప్రపంచానికి ఆదర్శం

- ఏవైఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి

నవతెలంగాణ-నెక్కొండ



ఆర్థిక,సామాజిక, రాజకీయ రంగాల్లోప్రపం చ వ్యాప్తంగా భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ప్రపంచ విజ్ఞానిగా పేరు ప్రతిష్టలు పొందిన తన జీవితం నేడు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి అన్నారు. అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ యువజన సంఘం నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు ఈదునూరి యాకోబు ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ ధమ్మా దీక్షఉత్సవాలను అంబేద్కర్, బుద్ధుని చిత్రపటాలకు పూలమాల వేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ 1956 అక్టోబర్ 14 న నాగపూర్‌లో 6 లక్షల మంది తో ధమ్మ దీక్ష అంబేద్కర్ తీసుకోవడం జరిగిందన్నారు . అభివద్ధి చెందిన అమెరికా దేశంలోని మెరీనా లాండ్ మైదానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అంబేద్కర్ గొప్పదనానికి నిదర్శనమన్నారు.

బాబాసా హెబ్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు, జీవితం నేటి సమాజానికి అవసరమన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, దళిత హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాటికాల యాకయ్య, దళిత నాయకులు కొంగర సూర్య రావు, ఈదునూరి లింగయ్య, ఇటికాల యాకయ్య, జాంజాల యాకయ్య, నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు తాడుగుల జనార్దన్, గారే శ్యాం ప్రసాద్, ఈదునూరి రాఘవులు, కానుకుర్తి శ్రీనివాస్, క్రాంతి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల ఏర్పాట్లుకు పూర్తి సహకారం

- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. శనివారం కాశిబుగ్గ దసరాఉత్సవసమితి అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో ప్రతినిధులు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ను మర్యాద పూర్వకంగా కలిసి బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లపై వినతి పత్రం సమర్పించారు. వీరివినతిపై సానుకూలంగా స్పందించిన బండ ప్రకాష్ ఉత్సవాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి కన్వీనర్ బయ్య స్వామి, సముద్రాల పరమేశ్వర్, బాంబుల కుమార్, రాచర్ల శ్రీనివాస్, ఆంజనేయులు, గుత్తికొండ నవీన్, ఓంప్రకాష్ కొలారియా, గోరంటాల రాజు, సిద్ధాజు శ్రీనివాస్, వేముల నాగరాజు, గణిపాక సుధాకర్, వలపదాసు గోపి, సిలువేరు థామస్ పాల్గొన్నారు.



తవ్వారు... వదిలారు....

- ఎన్నికల హామీగా మిగిలిన సీసీ రోడ్డు - ఇబ్బందులుపడుతున్న కాలనీవాసులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని పాతమార్కెట్ వీధి పశువుల దవఖా న దగ్గర నుంచి వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేని తనం వల్ల సీసీ రోడ్డు నిర్మా ణం కోసం రోడ్డు పక్కన తవ్వి వదిలేసిన గుంతలు ప్రజలకు ప్రాణసంకటంగా మారాయని కాలనీవాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఆరంభశూరత్వమే కావడంతో ఎన్నికల హామీలుగానే మిగిలిపోయే పరిస్థితి రాకుండా కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై కాంట్రాక్టర్‌ను 'నవతెలంగాణ' ఎప్పుడు వివరణ కోరినా రెండు రోజుల్లో పూర్తి చేస్తానని చెప్పటమే జరుగుతుంది. అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయం : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయానికి పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికై సత్వరమే స్పందించి అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అని ప్రజలు ఎప్పుడు అవసరం వచ్చినా 24గంటలు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి బి ఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉన్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు పశ్చిమ నియోజకవర్గంలోని మైనారిటీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ నాటి ప్రభుత్వాలు మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూశాయనీ, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల కోసం షాదిముబరాక్, కుట్టుమిషన్ల పంపిణీ, మైనారిటీ రుణాలు, మైనార్టీ స్కూల్స్, మైనారిటీలకు ఓవర్సీస్ స్కాల ర్షిప్, బక్రీద్, రంజాన్ సమయంలో మైనారిటీ కానుకలు, ఇఫ్తార్ విందు, ఇమామ్ లకు 5000 రూపాయలు ఇలా వందలాది సంక్షేమ కార్యక్రమాలు మైనారిటీల కోసం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.మత విద్వేషాలకు మత రాజకీయాలకు తెలంగాణలో చోటు లేదని, ఎన్నికల కోసం ఎన్నికలకు సమయంలో మైనారిటీల దగ్గరకు వచ్చేపార్టీలను దగ్గరరానివద్దని కోరారు.ప్రస్తుతం మైనారిటీలకు అందిస్తున్న లక్షరూపాయల రుణాలు పూర్తి సబ్సిడీతో అందిస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్నత చదువు కోసం విదేశాలకు వెళ్లే 50మంది విద్యార్థులకు ఇప్పటికే ఓవర్సీస్ స్కాలర్షిప్ అందించామని వివరించారు.

విద్య, వైద్యం,ఉద్యోగాల విషయంలో మైనారిటీ ఎల్లవేళలా అండగా ఉంటా నని తెలిపారు. మైనారిటీ మహిళల కోసం 300 కుట్టుమి షన్లను అందించామని స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరో 50 మంది కుట్టు మిషన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ హెచ్చుతగ్గులను అంచనా వేసుకోవాలి

- ట్రాన్స్‌కో సీజీఎం కిషన్



నవతెలంగాణ-ధర్మసాగర్

రైతులు విద్యుత్ ప్రసారంలోని వచ్చే హెచ్చుతగ్గులను బేరీజు చేసుకొని వాడుకోవాలని ట్రాన్స్‌కో సీజీఎం ఆపరేషన్ 2 కిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతులకు విద్యుత్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారి అభ్యర్థన మేరకు మండలంలోని కొందరి రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మండుతున్న భానుడి ప్రతాపానికి వరి పంటలు ఎండకూడదని విద్యుత్ పై రైతులకు అవగాహన కల్పించేందుకు వారు వాడుతున్న విద్యుత్ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పలు వ్యవసాయ బావులను సందర్శించి, విద్యుత్ హెచ్చు-తగ్గుల ను బేరీజు వేసి వినియోగం మోతాదుకు మించి ఉన్నందున విద్యుత్ కంట్రోల్ ఉపకరణాలను అమర్చుకోవాలని రైతులకు సూచించారు. వారానికొకసారి రైతులు స్టాటర్ డబ్బాలో బల్లులు చేరకుండా, సర్వీస్ వైర్ అతుకులు లేకుండా చూసుకోవాలని,అవసరం మేరకే విద్యుత్ వాడుకున్నట్లైతే సహరైతులకు సహకరించినవారౌతారని చెప్పారు. త్వరలోనే అదనపు ట్రాన్స్‌ఫార్మర్ కోసం సహకరిస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏడిఈ రణధీర్‌రెడ్డి, ఏడిఈ బొక్క దానయ్యసబ్ ఇంజనీర్ శశికాంత్ నాయక్,ఫోర్మెన్ లక్ష్మన్ నాయక్, లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రాం రెడ్డి, స్థానిక లైన్మెన్ రమేష్, జేఎల్ఎం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలతో గడప గడపకు కాంగ్రెస్

- కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ జన్ను పరంజ్యోతి



నవతెలంగాణ-ఐనవోలు

సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాల నినాదంతో గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా పున్నేల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జన్ను పరంజ్యోతి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీల కరపత్రాలను గడప గడపకు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడు తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు పథకాలను అమలు చేసామని చెప్పారు. గ్రామంలోని సమస్యలు తెలుసుకుంటూ గ్రామంలోని రోడ్లు సరిగా లేక డ్రైనేజీ సమస్యతో ప్రజలు చాలా వరకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల కు 2500, రూ.500 రూ లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. రైతు భరోసా రూ.15వేలు రైతులు కౌలు రైతులకు రూ.12వేలు, వ్యవసాయ కూలీలకు వరి పంటకు రూ 500 బోనస్, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికీ ఇంటిస్థలం 5లక్షలు, ఉద్యమ కారులకు 250 చ గ ఇంటి స్థలం, యువ వికాసం విద్యార్థులకు రూ.5లక్షల విద్య భరోసా, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత రూ 4000 నెలవారీ ఫింఛన్. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా కాంగ్రెస్ పార్టీ డిక్లర్ చేసిన ఆరు హామీలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇల్లందుల సారయ్య మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మాజీ ఉపసర్పంచ్ నర్సయ్య, అన్వేష్, బాబు, ఇల్లందుల కొమురయ్య, ఎడ్ల రాములు, మామునూరి అశోక్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గడపగడపకు బీజేపీ కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-దామెర

మండలంలోని ముత్యాల పెళ్లి, తక్కలపాడు గ్రామాల్లో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి గడపగడప కు కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కాళీప్రసాద్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గం కిడి బుచ్చిరెడ్డి, బీజేవైఎం కోశాధికారి సూరచందర్, పిట్టల రమేష్ ,చంద్ర కిరణ్ , గోగురా సతీష్, రాజేందర్, బిక్షపతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టు సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతగట్టు సబ్ స్టేషన్ పరిధిలోని కేసీ క్యాంపు, నారాయణ నగర్, ఎర్రగట్టుగుట్ట, కిట్స్ కళాశాల ఏరియా, హసన్‌పర్తి, రామారం, భీమారం, చింతగట్టు, కొమటిపల్లి గ్రామాల్లో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. ఆయా సమయాలలో ఆయా గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్‌కు అంతరాయం కలిగించే వివిద లైన్ క్లియరెన్స్ పనుల నిర్వహణ కోసం, మేయింటెనెన్స్ కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.

మైనర్ బాలికను వేధిస్తున్న యువకుడుపై కేసు

నవతెలంగాణ-డెస్క్

మైనర్ బాలికను వేధింపులకు గురి చేస్తున్న యువకుడి పై శనివారం కాజీపేట పోలీస్‌స్టేషన్లో కేసునమోదు చేయడం జరిగింది. కాజీపేట సిఐ సార్ల రాజు తెలిపిన వివరాల మేరకు కాజీపేట రైల్వే క్వార్టర్స్, చింతల్ బస్తికి చెందిన ఒక మైనర్ అమ్మాయిని కాజీపేట కూరగాయల మార్కెట్ చెందిన బొక్క అభిలాష్ అనే వ్యక్తి బాలికకుమాయమాటలు చెప్పి ఇబ్బందులకు గురిచేస్తూ వేధిస్తున్నాడని, అమ్మాయి ఇంట్లో కుటుంబ సభ్యులు లేని సమయంలో బాలికను బెదిరించి ఇంటి వద్ద బలవంతంగా పలుమార్లు శారీరకంగా అనుభవించాడని, తమ కూతురి ని ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాలిక తల్లి శనివారం పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ







నవతెలంగాణ- హనుమకొండ

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం బతుకమ్మ పండుగ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన ఉత్సవాలలో దాస్యం పాల్గొన్నారు.ఎంగిలిపూల బతుకమ్మను పురస్కరించుకుని బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మను పేర్చి కాలనీ వాసులతో వారి సతీమణి రేవతి భాస్కర్ మరియు వారి పిల్లలు క్రిష్ణవ్ భాస్కర్, క్రిషిక భాస్కర్‌లతో బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకుంటూ, తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా గౌరవిస్తున్నదని అన్నారు.ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై, ఉత్సవాల ముగింపు రోజైన సద్దుల బతుకమ్మ దాకా తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలంతా ఆటా పాటలతో కోలాట చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ సంబురాలతో, తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక పండుగ శోభ సంతరించుకుం టుందని ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వ వ్యాప్తంగా చాటుతుందని అన్నారు.మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు మహిళా సాధికా రతను పెంపొందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.ఈ కార్యక్ర మంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేయి స్తంభాల దేవాలయంలో ....

హనుమకొండ చౌరస్తా : వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా కమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణలో పూల పండుగ వేడుక బతుకమ్మ ఘనంగా ప్రారంభం బయింది. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆడి పాడారు.... ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ లయబద్ధంగా ఆడుతూ గౌరమ్మను భక్తితో మొక్కారు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని ఒకరితో ఒకరు ఆప్యాయతను పంచుకున్నారు.తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాలు పూలసంబరంతో మురిసిపోయాయి.ఎంగిలి పూల బతుకమ్మతోఎంగిలి పూలబతుకమ్మతో తెలంగాణ అంతటా పండుగ మొదలు కానున్నది. ప్రకృతిలో మమేకమై ఆటపాటలతో, ఆనందోత్సవాలతో నిర్వహించుకోనున్నారు. గుమ్మడి ఆకుపై ఒక్కొక్క పువ్వును పేరుస్తూ.. రంగుల పూలతో బతుకమ్మను పేర్చి పైన పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి ఆడి, పాడే పూల సంబురం మొదలుకానున్నది. జననీ జగన్మాత గౌరీదేవికి నవ వైవిధ్యాలతో, నవనైవేద్యాలను అర్పించనున్నారు.ఆడబిడ్డలు తమ మనోభావాలను పాటల రూపంలో వెల్లడిస్తారు. పల్లెపాట ప్రతి నోట ప్రతిబింబిం చనున్నది. తొమ్మిది రోజులు బతుకమ్మ ఉత్సవాలు.ఈ సంవత్సరం అక్టోబర్ 14న అమావాస్య (శనివారం) రోజు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమవుతున్నది. 22న అష్టమి ఆదివారం రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.

కాగా అక్టోబర్ 24న దశమి రోజున పండుగను పరుపుకోనున్నారు. తొమ్మిది రోజులు ఏ రోజుకు ఆరోజు ప్రత్యేకంగా పూజించడం ఈ పండుగప్రత్యేకత. ప్రతి రోజూ సాయంత్రం వేళల్లో అమ్మవారిని తంగేడు, తామర, జిల్లేడు, గునుగ, బంతి, చేమంతి, నందివర్ధనంలాంటి వివిధ రకాల పూలతో పేల్చి చుట్టూ రెండు చేతులతో చప్పట్లు కొడుతూ 'బతుకమ్మ బతుకమ్మ' అంటూ రకరకాల పాటలు పాడుకుంటూ కొలుస్తారు. పూలను రాగి పళ్లెంలో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ముందుగా తంగేడు ఆకులు, పూలు పల్లెంలో పేర్చుతారు. ఆపై తంగేడు పూల కట్టలు పేర్చుతారు.మధ్యమధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. అలాగే తెల్లని ఎంగు పూలను రంగులతో అద్ది పెడతారు. ఇది పూర్తయ్యాక పైన పసుపుతో చేసిన గౌరీ మాతను పెడుతారు. ఇలాతయారు చేసిన బతుకమ్మను ఇంట్లోనిదైవస్థానంలో పెట్టి అగరొత్తులతో అలంకరించి పూజిస్తారు.

జాతీయస్థాయి చిత్రకళ పోటీలో డాక్టర్ పిల్లి సృజన ప్రతిభ



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండకు చెందిన డాక్టర్ పిల్లి సృజన రామకృష్ణ 18 వ జాతీయ స్థాయి ఆన్ లైన్ ఆర్ట్ ఎగ్జిబిషన్ పోటీలో పాల్గొని తన చిత్ర కళా నైపుణ్యముతో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకము సాధించిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర డాక్టర్ పిల్లి సృజనగంగపుత్రకు డాక్టర్ తెలుగు రామకృష్ణతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ డాక్టర్ పిల్లి సజన రామకష్ణ రానున్న రోజుల్లో జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్నిఅవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కేజీబీవీ విద్యార్థి

నవతెలంగాణ-వేలేరు



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు వేలేరు కేజీబీవీ విద్యార్థిని ఎస్.శ్రీవాణి ఎంపికైనట్లు పాఠశాల ప్రత్యేక అధికారి శ్రవంతి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8న హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ సెక్రెటరీ తాబేటి రాజేంద్రన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల సీనియర్స్ సాఫ్ట్‌బాల్ ఎంపికలో పాల్గొని ఉత్తమప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీ లకు వేలేరు కేజీబీవీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్.శ్రీవాణి ఎంపికైనట్లు వివరించారు. ఈనెల 15,16 తేదీల్లో హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళల సాఫ్ట్‌బాల్ పోటీలకు హనుమకొండజట్టు తరపున పాల్గొననుంది. ఇందుకుగాను విద్యార్థిని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, వ్యాయామ ఉపాధ్యాయుని కిరణ్మయి, పాఠశాల సిబ్బంది విద్యార్థినిని అభినందించారు.

వరంగల్ సీపీని కలిసిన సీఐ రవి రాజు



నవతెలంగాణ-ఆత్మకూర్

వరంగల్ పోలీస్‌కమిషనర్ కార్యాలయంలో నూతనంగా పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీ కరించిన అంబర్ కిషోర్ ఝాను శనివారం ఆత్మకూర్ సీఐ రవిరాజు పుష్పగుచ్ఛం అందించి మార్య ద పూర్వకంగా కలిశారు.

ప్రభుత్వ అసమర్థత వల్లే నిరుద్యోగుల ఆత్మహత్యలు

- బీఆర్ఎస్‌ను ఓడిస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు
- డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డి.తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత వల్లే తొమ్మిదేళ్లలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని బిఆర్ఎస్ ను ఓడిస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని, యువత సిద్ధంకావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పిలుపునిచ్చారు. హనుమకొండ సుందరయ్య భవన్‌లో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువతకు జరిగింది ఏమీలేదని, అదిగో ఉద్యోగం ఇదిగో ఉద్యోగాలు ఉద్యోగాల జాతర అని ప్రకటనలతో మోసం చేసింది తప్ప ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. మరోసా రి అధికారంలోకి రావ డం కోసం హడావిడిగా నోటిఫికేషన్లు విడుదల చేయడమంటేనే యువతను మోసం చేసినట్లని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది నిరుద్యోగులు, ఉద్యో గాలు రాక ఆత్మహత్యలు చేసుకున్నారని, అవి ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఉద్యోగాలు రాకపో వడం శోచనీయమన్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం సెంటిమెంటును వాడుకొని పబ్బం గడుపుతుందని, దానివల్ల యువతకు జరిగేది ఏమీ లేదన్నారు. యువత ఆత్మహత్యలకు లోను కాకూడదని, నియంత పాలనకు చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేష్, ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు సముద్రాల అనిల్, మౌనిక, శివరాత్రి కరుణాకర్, అనంతగిరి దేవేందర్, రాచపూడి యువన్, ఎం.అశోక్, యం. సతీష్, లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఫుట్‌బాల్ జిల్లా జట్టు

నవతెలంగాణ-హన్మకొండ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ క్రీడ పోటీలను సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో ఆదివారం నుంచి జరుగుతుంది. ఈ రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళనున్న వరంగల్ ఫుట్‌బాల్ బాలికల జట్టు క్రీడాకారులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ వరంగల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బరుపాటి గోపి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వరంగల్ ఫుట్‌బాల్ బాలికల జట్టుకు క్రీడలకు సంబంధించిన పలు సూచనలతోపాటు క్రీడాస్ఫూర్తితో క్రీడలలో పాల్గొన్ని రాష్ట్ర స్థాయి వరంగల్ జిల్లా జట్టు విజయకేతనం ఎగురవేయాలని క్రీడాకారులతో తెలపడం జరిగింది. జట్టులోని క్రీడాకారుల వివరములు ఎస్. భువ న, ఎస్.స్వాతి, జే. అను, జే. మయూరి, జి.ఐశ్వర్య, జే.మాధురి, జి.శరణ్య, జి.నిహారిక, బి.ఇందు, ఎస్.వైష్ణవి, ఎం.శ్రీజ, కే.మౌనిక, జి.వైష్ణవి, టీ.కృపా, పి.శ్రీజ, టీమ్ కోచ్ జి. ప్రే మ్ ప్రసాద్‌రావు, టీమ్ మేనేజర్ గా జ్యోతి ఉన్నారు.

ఎర్ర సాంబయ్య సేవలు మరువలేనివి



నవతెలంగాణ-ఆత్మకూర్

నిరుపేదల సంక్షేమం కోసం భూస్వాములను ఎదిరించి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసిన మాజీ ఉపసర్పంచ్ మాదాసి ఎర్ర సాంబయ్య సేవలు మరువలేనియని ధర్మ సమాజ్ పార్టీ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మాదాసి ఎర్ర సాంబయ్య అనారోగ్యంతో మతి చెందిన విషయం తెలుసుకొని ఆయన కుమారుడు మాదాసి సురేష్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయనను అందరూ స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్యాధికారం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మైదం రవి, జిల్లా నాయకులు చిలువేరు రవిరాజు, మాదాసిరాజు, బాలాజీ రజినీకాంత్, మాదాసి గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం ఎంతో శ్రేష్ఠమైంది : ఆర్యవైశ్య సంఘం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అన్నదానం ఎంతో శ్రేష్ఠమైనదని ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. శనివారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో అన్నదాన వితరణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతీ ఒక్కరి ఆకలి తీర్చడం సామాజిక బాధ్యతగా యెంచి, తమ సహకార సంఘం ఆధ్వర్యంలో అమావాస్య తరుణాన ప్రతీ నెలా అన్నదాన వితరణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి మధు, పోకల రవి, నాగబండి వెంకట్రామ నర్సయ్య, ఐత బుచ్చిబాబు, మాదారపు ధనుంజయ, పాలకుర్తి సోమశేఖర్, శ్రీనివాస్, క్రిష్ణమూర్తి, పార్శి క్రిష్టారావు, నూక రమేష్, కౌడ లక్ష్మీనారాయణ, రామ్మోహన్, రవీందర్, గౌరిశెట్టి శ్రీనివాస్, ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ

ఆదివారం అక్టోబర్ 15, 2023 www.navatelangana.com

లాలూ ప్రసాద్ యాదవ్‌ను కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్

నవతెలంగాణ-బచ్చన్నపేట



వాస్విక్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ఆర్‌జేడి పార్టీ అధ్యక్షులు బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలు ప్రసాద్ యాదవ్‌ని శుక్రవారం పాట్నాలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మంత్రికి వివరించామని అన్నారు. సంస్థకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారి సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డు రావడంపై లాలు యాదవ్ అభినందనలు తెలిపారన్నారు. నవంబర్ 14న ఫౌండేషన్ 4వ వార్షికోత్సవ ఉత్సవాలకు ఆహ్వానించామన్నారు. ఈ కార్యక్రమంలో సాకేత్ శర్మ సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్, ముకేశ్ జీ బీహార్ ఎమ్మెల్యే కన్నా యాదవ్ ఆర్జేడి నేషనల్ యూత్ లీడర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ టికెట్ 'పల్లా'కా..? 'పొన్నాల'కా..?

- రసవత్తరంగా జనగామ రాజకీయం
- పొన్నాలను ఆహ్వానించిన మంత్రి కేటీఆర్
- 16న టికెట్ ఖరారు అవుతుందా..?
- కేసీఆర్ సభపై సర్వత్రా ఉత్కంఠ..?
- అయోమయంలో పార్టీ శ్రేణులు...

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్





జనగామ జిల్లా కాంగ్రెస్‌లో ఇంత కాలం నెలకొన్న వర్గపోరు సమసిపోయినట్లేనా అని కార్యకర్తలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. మాజీ మంత్రి, మాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్‌కి రాజీనామా చేయడంతో జిల్లా పార్టీలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హవా కొనసాగనుంది. జిల్లా కేంద్రమైన జనగామ నియోజకవర్గంలో వర్గపోరు లేకపోయినప్పటికీ మిగతా స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో రెండు, మూడు వర్గాలుగా విడిపోయి పార్టీ పని చేస్తోంది. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుండి పొన్నాల లక్ష్మయ్య నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఆయన రాజీనామకు పరిస్థితులు దారి తీసాయనేది వాస్తవం. గతంలో డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డికి పొన్నాలకు అసలు పొసగకపోయేది. పాలకుర్తి బదులు జంగా జనగామను కోరుకోవడంతో పార్టీ రెండు వర్గాలుగా వీడిపోయింది. మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రంగ ప్రవేశం చేయడంతో జనగామ కాంగ్రెస్ మూడు ముక్కలాటగా సాగింది. ఆ తరువాత జరిగిన పరిణామాలతో జంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి తరలిపోయారు. ఇక అప్పటి నుండి ఎమ్మెల్యే టికెట రేసులో నువ్వా నేనా అన్నట్లుగా పొన్నాల వర్సెస్ కొమ్మూరి నడుబ వార్ కొనసాగింది. కొన్ని అనుకోని పరిస్థితుల్లో పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారనే చెప్పాలి. అధికార పార్టీ నుండి ఆయనకు ఆహ్వానం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది.తెలంగాణ వచ్చిన తరువాత జనగామ మున్సిపాలిటీకి, మండల పరిషత్‌కు రెండు పర్యాయాలు ఎన్నికలు జరుగగా రెండు సందర్భాల్లో రెండింటిలోను కాంగ్రెస్ పార్టీకి కాస్త మెజార్టీ వచ్చింది. పొన్నాల లక్ష్మయ్య స్థానికంగా ఉండి కొద్దిగా శ్రద్ధ పెడితే మున్సిపాలిటీ కాని మండల పరిషత్ కాని కాంగ్రెస్ వశమయ్యేవి. పొన్నాల నిర్లక్ష్యం చేయడంతో అధికార బిఆర్‌ఎస్‌కు అవి వశమయ్యాయి. కాంగ్రెస్ పార్టీకి స్థానికంగా ఉనికి కూడా లేకుండా పోయింది. అంతే కాకుండా పొన్నాల లక్ష్మయ్య జనగామ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. తన అనుంగ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారు. చలా మంది అప్పుడు జంగా రాఘవరెడ్డి వైపు, ప్రస్తుతం చాలా మంది ఆయన అనుచర వర్గం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వైపు చేరిపోయారు. వారం రోజులుగా అసెంబ్లీ టికెట్ కొమ్మూరికి వస్తుందనే ప్రచారం జరిగింది. ఆ మరికొద్ది కాసేపటికే పొన్నాల లక్ష్మయ్యకు టికెట్ ఖరారయ్యిందట అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చక్కర్లు కొట్టింది. దీంతో కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు కూడా అయోమయానికి గురయ్యారు. ప్రస్తుతం పొన్నాల లక్ష్మయ్య రాజీనామాతో నియోజకవర్గంలో ఏక నాయకత్వం సాధ్యమయ్యిందంటున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో నెల కొన్ని వర్గపోరు సమస్యను కూడా పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా పార్టీ అధ్యక్షునిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపైనే ఉంటుంది.

ఇతర పార్టీలో పొన్నాల ఇముడగలడా..?

నలుగురు ముఖ్యమంత్రులు నేదుమల్లి జనార్ధన్‌రెడ్డి, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిల మంత్రి వర్గాల్లో క్యాబినెట్ మంత్రిగా పని చేసిన పొన్నాల లక్ష్మయ్య ఇతర పార్టీలలో అంత తొందరగా సర్దుకుపోగలడా అని చర్చించుకుంటున్నారు. 45 ఏళ్ళుగా ఉన్న కాంగ్రెస్‌లోనే అడ్జస్ట్ కాలేకపోయిన పొన్నాల కొత్త సహచరుల నడుమ ఎంత వరకు నెట్టుకురాగలడనేది ప్రశ్నార్ధకమే. ముఖ్యమంత్రి సభలో బిఆర్‌ఎస్‌లో చేరుతారని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. నిజానిజాలు మరో రెండు రోజుల్లో బయటకు వస్తాయనేది వాస్తవం.

పొన్నాలను ఆహ్వానించిన కేటీఆర్

అసెంబ్లీ ఎన్నికల ముందు జనగామ రాజకీయాలు రసవత్తరంగా మారడమే కాకుండా ఆసక్తిగాను తయ్యారయ్యాయి. టిపిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల నాలుగున్నర దశాబ్దాలుగా కొనసాగిన పార్టీ కాంగ్రెస్‌కు రాజీనామా చేయడం అందరకి ఆశ్చర్యాన్ని కలిగించింది. అంతే కాకుండా శనివారం బీఆర్‌ఎస్ అగ్రనేత కేటీఆర్ స్వయంగా ఆయన ఇంటికి వెళ్ళి ఆహ్వానించారు. ఆదివారం ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలిసి ఆయనతో చర్చించిన తరువాత తన రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుకుంటానని స్వయంగా మీడియాకు ప్రకటించడం గమనార్హం. దీంతో జనగామలో ఈ నెల 16న నిర్వహించే భహిరంగ సభలో పొన్నాల లక్ష్మయ్య ముఖ్యమంత్రి కేసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయంటున్నారు. నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం హెూరా హెూరీగా పోరాడిన లక్ష్మయ్య ఒక్క రోజు తేడాతోనే అధికార పార్టీలోకి వెళ్తుండడం రాజకీయాన్ని రసవత్తరంగా మార్చింది. నిన్న మొన్నటి వరకు శాసన సభ్యునిగా కొనసాగిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తెలంగాణ ఆర్టీసి చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఎమ్మెల్సీగా ఉన్న పల్ల రాజేశ్వర్‌రెడ్డి జనగామ నుండి అధికార పార్టీ అభ్యర్థిగా రంగం మీదరకు రావడం మరో ఆసక్తికర అంశం. బిఆర్‌ఎస్‌లోకి రాగానే పొన్నాల లక్ష్మయ్యకు అధికార పార్టీ టికెట్ కేటాయిస్తుందనే ప్రచారం మరో విశేషం. వారం రోజులుగా పల్ల రాజేశ్వర్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పార్టీ శ్రేణులను కలుస్తూ ఎన్నికల కోసం గ్రామాల వారీగా రంగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈతరుణంలో పొన్నాల రూపంలో ఆయనకు ఇబ్బంది కలిగే అవకాశాలు మెండుగానే ఉన్నాయనే ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. మరో వైపు కాంగ్రెస్‌లో పొన్నాల రాజీనామాతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి పోటీ లేకుండా పోయింది. గత ఎన్నికల్లో పొన్నాల లక్ష్మయ్య చివరి నిమిషం వరకు టికెట్ ఖరారు కాని విషయం తెలిసిందే. ఒక వేళ పొన్నాలకు బిఆర్‌ఎస్ టికెట్ కేటాయిస్తే జనగామ రాజకీయాలు రాష్ట్ర స్థాయిలో అందరిని ఆకర్షిస్తాయి. కాంగ్రెస్‌లో టికెట్ కోసం పోరాడిన పొన్నాల, కొమ్మూరి ఎన్నికల బరిలో గెలుపు కోసం పోటీపడాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సారి జనగామ నియోజకవర్గ రాజకీయం రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశమవుతోంది.

ఎన్నికల కమిటీలకు ప్రత్యేక శిక్షణ తరగతులు

- కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల నోడల్ అధికారులు పకడ్బందీగా తమ విధులు నిర్వహించాలని, ఎన్నికల కమిటీలకు ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తామని, క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి రోజువారిగా నివేదికలను అందజేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసినితో కలిసి జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన ప్రత్యేక నోడల్ అధికారులు, సంబంధిత ఎన్నికల బృందాల సిబ్బందికి ఆయన సుధీర్ఘంగా టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. కమిటీల వారీగా ఎన్నికల నిర్వహణ కోసం మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ మేనేజ్‌మెంట్, మెటీరియల్ మేనేజ్‌మెంట్, రవాణా మేనేజ్‌మెంట్, కంప్యూటరైజేషన్ సైబర్ సెక్యూరిటీ ఐటి సిస్టం, స్వీప్ ఆక్టివిటీస్, ఓటరు అవగాహన, నమోదు కార్యక్రమం, లా అండ్ ఆర్డర్, వి.ఎం.సెక్యూరిటీ ప్లాన్, ఈవిఎం మేనేజ్‌మెంట్, ఎన్నికల నియమావళి, ఖర్చుల కమిటీ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, ఈటి పిబిఎస్, మీడియా కమ్యూనికేషన్స్ తదతర అంశాలకు సంబంధించి సుధీర్ఘంగా ప్రతి ఒక్క నోడల్ అధికారితో ఆయన మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి జాప్యం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని, ఏదైనా చిన్న, చిన్న సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది కోసం వసతి, భోజనం తదతర సౌకర్యాలు పరిశీలించి అంచనా వేసుకొని సిద్ధంగా ఉండాలని అట్టి వివరాలను నివేదిక సమర్పించాలని ఆదేశించారు.జిల్లా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాలు చేసిన కంట్రోల్ రూంలో సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించి ఎమైనా సమస్యలుంటే అందులో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు, వివిధ సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

నవతెలంగాణ-తొర్రూరు రూరల్



మండలంలోని కంటయపాలెం పోలేపల్లి గ్రామాలకు చెందిన టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు చేరవేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికునుల పని చేయాలన్నారు. కంఠాయపాలెం గ్రామానికి చెందిన సుమారు 70 మంది పోలేపల్లి గ్రామానికి చెందిన మరికొంతమంది చేరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, గ్రామ ఇంఛార్జి కొండెం ఉపేందర్‌రెడ్డి, ఎడ్ల వెంకట్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మొకటి వెంకన్న, వార్డ్ మెంబర్ ఉపేందర్, మందపురి శ్రీధర్, మంధపురి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే


నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని పగిడిపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గంధసిరి లింగయ్య (69) అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రామ్ సింగ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు మూల మురళీధర్ రెడ్డి, చెన్నయ్య, మరిపెడ మాజీ కోఆప్షన్ సభ్యులు అయుబ్ పాషా, మండల కో ఆప్షన్ సభ్యులు మోసిన్ బేగ్, మంగీలాల్, వెంకన్న బాలమల్లు, మంగ్యా నాయక్, వేణు ఉన్నారు.వివిధ పార్టీల నాయకులు డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ వివిధ పార్టీల నాయకులు పార్థివ దేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కాంగ్రెస్ ఆరు పథకాలపై ప్రచారం

నవతెలంగాణ-ఇనుగుర్తి



కాంగ్రెస్ ఆరు పథకాల హామీ పత్రాల కార్డులను శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో వస్తే అమలు చేయనున్న ఆరు పథకాలను ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, శిలం యాకూబ్ రెడ్డి, చిన్నాల వెంకన్న, బీచ్చ నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం ఓపిఎస్‌ల ఎదురుచూపులు

- ఆరు నెలలుగా అందని వేతనాలు

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్మికులు వెట్టిలో మగ్గుచున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. పల్లె ప్రగతిలో చేపట్టిన నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికల నిర్వహణతో పాటు రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటడం నాటిన చెట్లకు తవటం పెట్టించడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించడంలో ఉపాధి కూలీలతో పని చేయించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణలు భారంగా మారాయి. రాష్ట్రంలో సుమారు 1000 మంది ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తుండగా జనగామ జిల్లాలో 48 మంది పనిచేస్తున్నారు. ఆరు నెలలుగా వేతనాలు అందకపోయినా విధి నిర్వహణలో నిమగ్నమవుతున్నారు. 15 వేలతో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు 10600 మాత్రమే చేతికందుచున్నాయి. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్న లక్ష్యంతో కలలుగన్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. విధులు నిర్వహిస్తూ ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వేయికళ్లతో వేతనాల కోసం ఎదురు చూస్తున్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో అందరూ పంచాయతీ కార్యదర్శులు సమాన పని చేస్తుండటంతో ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థలో వ్యత్యాసాలను ఏర్పాటు చేసిందని అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను విస్మరించిందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పల్లె ప్రగతిలో ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిలతో వెట్టి చేయించుకుంటుందని ఉద్యోగ భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆరు నెలల వేతనాలను చెల్లించాలని ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు కోరుచున్నారు.

మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి

- విద్యార్థులపై కేసులను ఎత్తివేయాలి
- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం

నవతెలంగాణ-జనగామ



గ్రూపు-2 పరీక్ష వాయిదా పడిందని మనస్థాపానికి గురై హైదరాబాద్ అశోక్ నగర్‌లో ప్రైవేట్ హస్టల్‌లో ఆత్మహత్య చేసుకోని చనిపోయిన నిరుద్యోగ విద్యార్థినీ ప్రవల్లిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం మండిపడ్డారు. శనివారం ప్రజా సంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, బిఎస్‌వైఎఫ్, పిడిఎస్‌యు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మబిక్షం మాట్లాడుతూ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ పరీక్ష నిర్వహణలో లోపభూయిష్టంగా ఉందని విమర్శించారు. దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడం లాంటివి జరిగుతుంటే మళ్ళీ సమయాన్ని పొడిగించడం వలన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు చెల్లించి, హస్టల్స్‌లో వేలాది రుపాయాలు ఖర్చు చేస్తూ నిరుద్యోగులు చదువుకుంటున్నారని తెలిపారు. వారీ ఇబ్బందులు ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత కనీసం విద్యార్థి, నిరుద్యోగులకు భరోసా ఇవ్వడంలో శ్రద్ధ కనపరచడం లేదన్నారు.పోన్నాల ఇంటికెళ్లిన కెటిఆర్,విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదా..? అని ప్రశ్నించారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని విద్యార్థి జేఏసీ డిమాండ్ చేస్తుందన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా ఎస్‌ఎఫ్‌ఐ నిలుస్తుందన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎస్‌యు జిల్లా అధ్యక్షులు విజయ్, బిఎస్‌వైఎఫ్ జిల్లా ఇన్చార్జి సుమన్, పిడిఎస్యు నాయకులు అఖిల్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సందీప్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

మూతపడుతున్న సర్కారు స్కూల్లు

- ప్రైవేట్‌కు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ప్రైవేటు ఇంగ్లీష్ విద్యా మోజులో తల్లిదండ్రులు గ్రామీణ ప్రాంతం మొదలు పట్టణాలలో కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించడం ఆనవాయితీగా మారుతున్నది. దీనికి తోడు ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలు గ్రామీణ ప్రాంతంలో మారుమూల ప్రాంతాలకు బస్సులను నడుపుతున్నారు. దీని కారణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రైమరీ స్కూలు మూతపడుతున్నాయి. ఇప్పటివరకు పాలకుర్తి మండలంలో 16ప్రైమరీ స్కూల్లు విద్యార్థులు లేక మూతబడిన సంఘటనలు నెలకొన్నాయి. ఇప్పటికీ కొన్ని ప్రైమరీ స్కూళ్లలో పదిమంది విద్యార్థుల కంటే సంఖ్య తక్కువ సంఖ్యతోనే స్కూలు నడుస్తున్నాయని ఉపాధ్యాయ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం 2018లో మాత్రమే డీఎస్సీ వేసింది. 2023లో డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేద్దామని నోటిఫికేషన్ వేసినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా రద్దైన పరిస్థితి నెలకొంది. ఉపాధ్యాయుల రిటర్మెంట్, పదోన్నతుల కారణంగా మండలంలో ఇప్పటికీ 67 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తుంది. ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపి ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పట్టం కట్టాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మోసపూరిత హామీలిచ్చి పబ్బం గడుపుతున్న పార్టీలకు స్వస్తి పలికి, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కొత్త నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, నియోజక వర్గ అభివృద్ధికై పట్టం కట్టాలని విద్యుత్ శాఖ రాష్ట్ర నాయకులు వడ్లకొండ పర్శరాములు విమర్శించారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నియోజక వర్గానికి చేసిందేమీ లేదని బీఆర్‌ఎస్ పాలనలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గం వెనుకబడిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ప్రజలికిచ్చిన హామీలు కేసీఆర్ ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు. నియోజక వర్గంలో ఎమ్మెల్సీ కడియం,ఎమ్మెల్యే రాజయ్యల మధ్యవిమర్శలు తప్పా నియోజక వర్గ ప్రజలకు ఓరగబెట్టిందేమీలేదని విమర్శించారు. తాను నియోజక వర్గ ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడేందుకు ప్రజా క్షేత్రంలోకి వస్తున్నానని ప్రజలంతా ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బదావత్ రాంధన్, జోద్ యాకుబ్, అశోక్, రాజు, నరేష్, మహేష్, గుగులోత్ నరేష్, ప్రవీణ్, రాజు, శేఖర్, మహేందర్, హలీం, సదానందం, తదితరులు పాల్గొన్నారు.



16న కేసీఆర్ సభకు భారీగా తరలిరండి

- లక్షకు పైగా తరలింపు ఏర్పాట్లు
- కాంగ్రెస్ అట్టర్లీ ఫ్లాప్ అయింది
- పొన్నాలపై రేవంత్ వాక్యాలు బాధాకరం
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-జనగామ



రేపు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు జనం భారీగా తరలి రావాలని రాష్ట్ర పంచాయతీ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు నిచ్చారు.ఈనెల 16వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించు ఆశీర్వాద సభ సందర్భంగా శనివారం టిఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ను మరోసారి ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దయవలన జనగామ జిల్లా ఏర్పడిందన్నారు. అలాగే ఎప్పుడూ ఊహించని విధంగా జనగామ జిల్లాకు మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎన్నికలకు రాగానే ప్రజలకు ఏపని చేపట్టని వివిధ పార్టీల నాయకులు ప్రజల వద్దకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గత 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ అట్టర్లి ఫ్లాప్ అయిందన్నారు. కాంగ్రెస్ టికెట్ల పంపిణీలో పూర్తిగా గందరగోళం నెలకొందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్యను రేవంత్ రెడ్డి అనుచితంగా మాట్లాడడం బాధాకరమన్నారు. 4 ఏళ్ల రాజకీయ జీవితంలో పొన్నాల కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశారన్నారు. పొన్నాల లక్ష్మయ్య బీఆర్‌ఎస్ పార్టీలోకి వస్తే తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సీనియర్ నాయకుల్ని రేవంత్‌రెడ్డి తిట్టడం దుర్మార్గమన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి టిక్కెట్లు అమ్ముకోవడం, కొనుగోలు చేయడం అల వాటైపోయిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ అమలు చేయాలని అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రజల ముందుకు వస్తుందన్నారు. కానీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో టిఆర్‌ఎస్ పార్టీ జనగాం నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు చురుకుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్షమందికి పైగా వచ్చిన ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జనగామ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు రెండు మున్సిపాలిటీల నుండి లక్షకు పైగాజనం తరలించేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు జనగామ పట్టణం అంబేద్కర్ చౌరస్తా నుంచి బైక్‌ర్యాలీతోపాటు కళా బృందాల కళారూపాలు మహిళలు ఆటలో ప్రదర్శన తదితర కార్యక్రమాల తోర్యాలీ ఉంటుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి కెసిఆర్ సభాస్థలికి చేరుకుంటారన్నారు. జర్మన్ స్ట్రక్చర్‌లో సభ ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఎన్నికల్లో మొట్టమొదటిసారిగానిర్వహించు ఆశీర్వాద సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందన్నారు.టీఎస్ ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ సభను విజయవంతం చేసేందుకు ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, జెడ్పి చైర్మన్ పి.సంపత్ రెడ్డి, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు జల్లి సిద్ధయ్య, జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పి జమున, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి. సిద్ధి లింగం, బండ యాదగిరి రెడ్డి, చేవల్ల సంపత్, మేకల కళింగ రాజు, కౌన్సిలర్లు సర్పంచులు పాల్గొన్నారు.

'పల్లా'కు చోటు లేదు

- కో-ఆర్డినేటర్ జంగిటి నరేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ ప్రజా చైతన్యంగల గడ్డ, సాయుధ పోరాటలకు పుట్టినిల్లు, ప్రజా ఉద్యమాల అడ్డ,బానిస బ్రతుకుల విముక్తి ప్రదాత, తెలంగాణ తొలి, మలి దశల ఉద్యమాల స్ఫూర్తి, జిల్లా సాధన కోసం నిరంతరం పోరాడి విజయం సాధించిన వీర భూమి. ఈ నేలపై భూస్వామ్య, కార్పొరేట్ శక్తులకు, అడ్డాగా అధికార పార్టీ ఎత్తుగడల ఎలికలో బలియిన ఈ ప్రాంతం ఇక ముందు బలి కావడం ఇష్టం లేని సమాజం ఉంది. కావున ప్రాంతీయేతరుడైన ముత్తిరెడ్డి పరిపాలించడం వల్ల జరిగిన నష్టాన్ని ఇన్ని రోజులు చూసాము. అనుభవించాము. మళ్ళీ ఆ పరిస్థితులు రాకుండా ఉండాలంటే, నేడు స్థానిక నాయకుడూ కొమ్మూరినే గెలిపించాలనే వాదన కూడా ప్రజల్లో బలంగా ఉంది. నేడు ప్రాంతీయేతరుడు ఆయన పల్లా రాజేశ్వర్ రెడ్డి అధికార బిఆర్‌ఎస్ పార్టీ నుండి అభ్యర్థిత్వం ఖరారైన నేపథ్యంలో విస్తృతమైన చర్చకు దారి తీస్తుంది.ప్రతి పల్లె కదులుతుందని, నిశ్శబ్ద విప్లవం దూసుకొస్తుందనీ నరేష్ మండిపడ్డారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | అక్టోబర్ 15, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ గెలుపు కొరకు కృషి చేయాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్



రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే బానోతు శంకరనాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ నియోజకవర్గంలో భారాస పార్టీ గెలుపు కొరకు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ఈదులపూసపల్లి గ్రామంలో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి కబుర్లతో ముందుకు వస్తారని వారి కపట రాజకీయాలను ప్రజల ముందుపెట్టాలని సూచించారు. 70ఏళ్లు పాలించిన టిడిపి కాంగ్రెస్ హయాంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఆత్మాభిమానం నినాదంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛాయిత వాతావరణంలో జీవిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, నాయకులు మార్నేని వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు గద్దె రవి, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, ఇంచార్జ్ సుధగాని మురళి పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురి చెయ్యొద్దు : సీఐ ఎల్.రాజు

నవతెలంగాణ-మరిపెడ



ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఓటర్లను ప్రలోభాలకు గురి చేయొద్దని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరిపెడ సీఐ ఎల్.రాజు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాహనదారులు ఏలాంటి ఆధారాలు లేకుండా డబ్బు,మద్యం, తరలిస్తే వారిపై ఎన్నికల ఉల్లంఘన కింద నమోదు చేస్తామన్నారు. ప్రజలను ప్రలోభాలకు ఇబ్బందులకు గురి చేసే వారి పై పోలీస్ నిఘ నిరంతరం ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వాట్సప్ గ్రూపుల ద్వారా వ్యక్తిగత దూషణలు చేసుకొని పార్టీలపరంగా గొడవలకు దారి తీసే పోస్టులు పెట్టిన శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మరిపెడ ఆ సర్కిల్ పరిధిలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలు ప్రజలు అర్థం చేసుకోనీ పోలీస్ శాఖ సూచనలు పాటించి సహకరించాలని మరిపెడ సీఐ రాజు కోరారు.

కాంగ్రెస్‌ను ఆదరించాలి : కత్తి స్వామి


నవతెలంగాణ-ఇనుగుర్తి



ప్రజాస్వామ్యాన్ని బతికించుకునేది కాంగ్రెస్ అని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పిసిసి మాజీ సభ్యులు గుగులోత్ దశ్రు నాయక్, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కత్తి స్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి పార్టీ టికెట్ కేటాయించిన ఇనుగుర్తి మండల ప్రజలు ఆదరించాలని నాయకులను కోరారు. సీఎం కేసీఆర్ ఉద్యమ ద్రోహులను పాలకులుగా చేసి ప్రజల సొమ్మును అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. దశ్రు నాయక్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలను చూస్తే ఎమ్మెల్యేకు వణుకు పుడుతుందన్నారు. జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను చూసి యువత పార్టీలో చేరుతున్నారన్నారు. కేసీఆర్ చెప్పిన హామీలను పక్కకు పెట్టి లిక్కర్ మీద ఉన్న ఆలోచన యువత భవిష్యత్తు మీద లేకుండా పోయిందని, రాష్ట్రంలో దళిత బంధు పేరుతో దళితులను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి కాలేరు శివాజీ, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా మల్సూర్, మాసాడి శీను, ఇస్లావత్ చందు ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, బ్లాక్ కార్యవర్గ సభ్యుడు పడాల కుమార్, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, మామిడి జనార్ధన్ ,రావుల మల్లేశం, కామినేని సురేష్, బానోత్ ఈరన్న, శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, బానోత్ వీరు, ఇనుగుర్తి గ్రామ ఉపాధ్యక్షులు దేవులపల్లి వేంకన్న, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఓర్రె కవిత ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాంకాలి రాము, మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే జాన్మియా, ఎస్టీ సెల్ నాయకులు బానోత్ సూర్య, పట్టణ యువజన అధ్యక్షుడు గండు అజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు మలిశెట్టి శ్యామ్, కారు పోతుల నరేష్, పిట్టల నరేష్, షేరు శ్రీనివాస్, ఉమ్మ గాని ప్రభాకర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య, కాలేరు రాజు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక


నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి అదేశానుసారంగా గూడూరు మండలంలోని భూపతిపేట, చిన్నఎల్లపురం గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీలను శనివారం ఎన్నుకున్నట్లు గూడూరు మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు తెలిపారు. భూపతిపేట గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎల్లబోయిన కార్తిక్, ఉపాధ్యక్షులు లింగాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి దొనికల కిరణ్ గౌడ్, కార్యదర్శిగా షబీర్ సహాయ కార్యదర్శి పొగులకొండ సతీష్, కోశాధికారిభూక్య సురేష్, కార్యవర్గ సభ్యులు మద్దెబోయిన రాజు, భూక్య నరేష్, బొబ్బల శివ,దొనికల రమేష్, గంద్రపల్లి సుధీర్, చిన్న ఎల్లపురం గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆవుల మహేష్, ఉపాధ్యక్షులుగా గుగులోత్ యాకుబ్, ప్రధాన కార్యదర్శి పూస రాజు కూమార్ కార్యదర్శి బానోత్ వీరన్న, సహాయ కార్యదర్శిగా అంగోత్ కిషన్, కోశాధికారిగా కున్సోత్ హట్టి, కార్యవర్గ సభ్యులు గుగులోత్ ప్రభాస్, కున్సోత్ రవి, గోసుల మల్లేష్, మూడు సీతారాం, బానోత్ భద్రులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టె వెంకన్న,జిల్లా కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి,మండల నాయకులు పూజారి శంకర్, గోపగాని మహేందర్,నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి హెచ్చు శివ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీ నారాయణ, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారవత్ కిషన్, సీతానగరం గ్రామ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, భూపతిపేట గ్రామ అధ్యక్షుడు రాజబాబు, చిన్న ఎల్లపురం గ్రామ అధ్యక్షుడు వెంకట్రాము, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సౌళ్ల తండా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని సౌళ్ల తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా భూక్య రవిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం సౌళ్ల తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా భూక్య రవి నాయకులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తల సమస్యను నా సమస్యగా భావించి నిరంతరం సమస్యల పరిష్కార దిశగా వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య, నాయకులు రాజు, వెంకన్న రవి, దేవేందర్, రాజేందర్, రవీందర్, శ్రీనివాస్, కిషన్, సీతారాములు, ఊమ్లా తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగుతున్న జోనల్ క్రీడలు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మున్సిపాలిటీ శివారులోని స్థానిక సాంఘిక సంక్షేమం బాలుర గురుకుల పాఠశాలలో ప్రారంభమైన జోనల్ క్రీడలు శనివారం ఉత్సాహ భరితంగా సాగుతున్నాయి. రెండో రోజు ఐదు కిలో మీటర్ల పరుగు పందెంలో అండర్ 19 విభాగంలో దమ్మపేట పాఠశాలకు చెం దిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. మరిపెడ విద్యార్థి రెండో స్థానం సాధించగా, పాల్వంచ చెందిన విద్యార్థి మూడో స్థానంలో నిలిచారు. లాంగ్, హై జంప్‌లో విజయం సాధించిన విద్యార్థులకు మరిపెడ మున్సిపల్ కమిష నర్ ఏ.రాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శ్రీ నివాసరావు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు నగదు బహుమతులు

- డిపో మేనేజర్ పరిమళ

నవతెలంగాణ-తొర్రూరు

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన వారికి ప్రత్యేక నగదు బహుమతులు అందజేయనున్నామని డిపో మేనేజర్ పరిమళ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలలో 21, 22, 23, 28, 29, 30 తేదీల్లో ప్రయాణించిన వారిలో 110 మంది ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి రూ. 11 లక్షల నగదు బహుమతులు అందజేయనునట్లు పేర్కొన్నారు. వరంగల్ రీజియన్ పరిధిలో 5 మంది మహిళలు మరియు 5 మంది పురుషులకు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ఒక్కొక్కరికి 9900 రూపాయల చొప్పున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బస్సు దిగిన తర్వాత ప్రయాణికులు టికెట్ వెనుక మీ యొక్క ఆధార్ కార్డు ప్రకారం పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్‌లో వేయాలని, ఈ బహుమతులు ఎండి సజ్జనార్ అందజేస్తారని తొర్రూర్ డిపో మేనేజర్ కే.పరిమళ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

- జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

నవతెలంగాణ-మహబూబాబాద్



అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేలా పోలీస్ అధికారి యంత్రాంగం కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అంతర్ జిల్లా పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రాం సింగ్ జీ పాటిల్, ములుగు ఎస్పీ గౌస్ ఆలం, ములుగు ఏఎస్పీ అశోక్ కుమార్, ఏటూరునాగాం ఏఎస్పీ సంకీర్త్ సిరిశెట్టి, మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ, పాల్గొన్నారు. ఈ సమావేశంలో అంతర్ జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు, వాహనాల రాకపోకలపై చర్చించారు. ఎన్నికల నేపథ్యంలో ములుగు, మహబూబాబాద్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టుల నుంచి ఇలాంటి అవంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన నిఘా, పోలీస్ గస్తీ ఏర్పాట్లపై చర్చించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో నగదు రవాణా, మద్యం, ఇతర మాదకద్రవ్యల నియంత్రణ కోసం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు నిర్వహణ పై, తనిఖీలపై చర్చించారు.

తొర్రూరు : ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రం సింగ్ జి పాటిల్ అన్నారు. శనివారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ సంగ్రం సింగ్ జి పాటిల్ రాబోయే ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరుపై పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎలక్షన్ లో మోడల్ కోడ్ కండక్ట్ కచ్చితంగా పాటించాలని తొర్రూర్ సబ్ డివిజన్ అధికారులకు సూచించారు. ఎలక్షన్ ఎన్ఫోర్స్మెంట్ పెంచాలని, ఓటర్లను ప్రలోబాపెట్టే వారిపై చట్టప్రకారం ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే ఎలక్షన్‌లలో ఫ్రీ అండ్ ఫేర్ ఎలక్షన్ జరిగేలా అందరూ సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి జి.వెంకటేశ్వర బాబు, సీఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రవల్లిక కుటుంబాన్ని ఆదుకోవాలి



నవతెలంగాణ-గార్ల

వరంగల్ జిల్లా పోన్నెకల్‌కు చెందిన నిరుద్యోగ విద్యార్థిని ప్రవల్లిక హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో డిఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న తరుణంలో డిఎస్సీ పరీక్ష వాయిదా పడటంతో ఆత్మహత్య చేసుకున్న ప్రవల్లిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రవల్లిక అశోక్ నగర్‌లోని బృందావన్ హాస్టల్‌లో ఉంటూ డిఎస్సీతో పాటు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతుందని ఇటీవల ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వగా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో డిఎస్సీ వాయిదా వేసిన క్రమంలో ఇప్పట్లో ఉద్యోగం రాదని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని ప్రవల్లిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ముమ్మాటికి ప్రభుత్వ హత్యే...

మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుని మరణించిన విద్యార్థిని ప్రవల్లికది ప్రభుత్వ హత్యేనని మాజీ ఎయంసి చైర్మన్ భూక్య నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. లక్షల మంది నిరుద్యోగ విద్యార్థులు వేల రూపాయల ఫీజులతో సంవత్సరాల తరబడి కోచింగ్‌లు తీసుకుంటున్న ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వకపోవడం, ఇచ్చిన కొన్ని పరీక్షలు రద్దు కావడం వలన నిరుద్యోగులు మానసికంగా కుంగిపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవల్లిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రవళిక హత్య కు ప్రభుత్వమే బాధ్యత వహించాలి : కాంగ్రెస్

నెల్లికుదురు : ప్రవళికది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య అనే ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మహమ్మద్ రేష్మ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతోనే చలగాటమాడుతుందని, తెలంగాణ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థుల తెలంగాణ వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని మా భవిష్యత్ మారుతుందని మా ఉద్యోగాలు మాకు వస్తాయని ఎన్నో పోరాటాలు చేశారన్నారు. వారు ప్రాణాలను తెగించి తెలంగాణ సాధించారన్నాని, విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల ఏర్పడ్డ తెలంగాణలో యువకులకు అన్యాయం జరిగిందన్నారు. కేసీఆర్ కుర్చీ ఎక్కినంక ఉద్యోగాలు వేయకుండా టిఆర్ఎస్ పార్టీ లీడర్లని పెంచుకుంటూ వారు కుర్చీ కోసం కొట్లాడుకోవడం జరుగుతుందని, వారి కుటుంబంలో కవిత ఓట్లలో ఓడిపోతే ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి కవితని గెలిపించుకుంటాడు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటుంటే ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే కేసీఆర్‌కి వారు అవపడట్లేదు అందుకు కేసీఆర్ బిడ్డ కవితకైనా మహిళలు గుర్తుకు రావడం లేదా..? ఈ ఆత్మహత్య అవపడుతలేదా..? అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రవళిక ఆత్మహత్యతోనైనా నిరుద్యోగులు మొత్తం ఉద్యోగాలు వేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. లేకపోతే అదే యువత తెలంగాణ ప్రభుత్వం గద్దెదించే వరకు పోరాడి రేపు వచ్చే ఎలక్షన్లలో టిఆర్ఎస్ ఓడిస్తారన్నారు.

కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలి

మహబూబాబాద్ : ప్రైవేట్ హస్టల్‌లో ఆత్మహత్య చేసుకోని చనిపోయిన నిరుద్యోగ విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని నిరుద్యోగులు విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు సోమన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్, నిరుద్యోగులు ప్రవీణ్, శశి మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంలో ఇది 8వ నిరుద్యోగుల ఆత్మహత్య అన్నారు. సరైన ప్రణాళిక లేకుండా రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వ్యవరిస్తుందన్నారు. పరీక్ష నిర్వహణలో లోపభూయిష్టంగా ఉంది అని, దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడం లాంటివి జరిగుతుంటే మళ్ళీ సమయాన్ని పొడిగించడం అంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కోచింగ్ సెంటర్లకు లక్షల రుపాయలు చెల్లించి, హస్టల్స్‌లో వేలాది రుపాయాలు ఖర్చు చేస్తూ నిరుద్యోగులు చదువుకుంటున్నారు. అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత కనీసం విద్యార్థి, నిరుద్యోగులకు భరోసా కల్పించడం లేదన్నారు, పొన్నాల ఇంటికెళ్లిన కెటిఆర్,విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదా అని ప్రశ్నించారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్ వనిత, డివి నాయక్ , విద్యార్థి సంఘ నాయకులు మంద శశి కుమార్, సూర్య ప్రకాష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు













నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని 44 గ్రామపంచాయతీలతో పాటు మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాలలో ఎక్కడ చూసినా చెరువుల మత్తడి దగ్గర బొడ్డెమ్మను ఏర్పాటు రంగురంగుల బతుకమ్మను చేసుకొని తొమ్మిది రోజులు పాటు నిర్వహించే ఈ సంబరాలకు మహిళలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తండ ధర్మారం గ్రామంలో ఎంపీపీ అరుణ రాంబాబు, తానంచర్ల గ్రామంలో జెడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి తేజవత్ శారద రవీందర్, సర్పంచ్ శ్వేతా ముఖేష్, మరిపెడ మున్సిపాలిటీ పట్టణంలోని మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర, బీచ్ రాజుపల్లి గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు గుడిపూడి మంజుల నవీన్ రావు ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా ప్రారంభించారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని రామాలయంలో, మరిపెడ విలేజ్ శివాలయం వద్ద మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఎంగిలిపూల బతుకమ్మతో ఆటలు, పాటలుఆడారు. ఇదే క్రమంలో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల జోనల్ క్రీడల ఉత్సవాల సందర్భంగా గురుకుల పాఠశాల అధ్యాపక బృందం ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పర్వతం శ్రీనివాసరావు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండలంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామాలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో డీజేఏలు చేసుకొని గ్రామాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నరసింహుల్‌పేట : గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గంగయ్యకుంట దగ్గర శనివారం విద్యుత్తు కాంతులతో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేడుకలకు వచ్చే వారిక సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి తెలిపారు. ఎస్సై సతీష్ ఎలాంటి ఆవంచనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.


బయ్యారం : మండల పరిధిలోని పలు కాలనీల్లో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ,చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. మండల కేంద్రంలోని బతుకమ్మకుంటలో జరిగిన వేడుకలకు పుర ప్రముఖులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అధికారులు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ వేడుకల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గార్ల : స్థానిక శివాలయంలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలతో మహిళలు అంగరంగవైభవంగా నిర్వహించారు. మహిళలు, యువతులు ప్రకృతిలో లభించే వివిధ రకాలైన పూలతో అలంకరించిన బతుకమ్మలను శివాలయంలో చప్పట్లతో బతుకమ్మ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఉప సర్పంచ్ కె. మహేశ్వరావు, మహిళలలు,చిన్నారులు పాల్గొన్నారు.

కురవి : మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలంతా తీరొక్క పూలు తెచ్చి రంగవల్లుల వలె బతుకమ్మలను పేర్చి కోలాటాలు, ఆట,పాటలతో బతుకమ్మ పండుగను వైభవోపేతంగా జరుపుకున్నారు. అనంతరం గ్రామ శివారు పెద్ద చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు.

చిన్నగూడూరు : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభం జరుపుకున్నారు.చిన్నగూడూరు, పగిడిపల్లి, గుండంరాజుపల్లి, జయ్యారం ఆయా గ్రామాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

గూడూరు : మండలంలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండలంలో మొదటిరోజు సింగిల్ పూలతో బతుకమ్మల పేర్చిన ఆడపడుచులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలతో సమీప దేవాలయాలలో బతుకమ్మ ఆటపాట నిర్వహించారు. మండల కేంద్రంలోని చంద్రు గూడెం , గొల్లగూడెం గూడూరు ప్రాంతాలకు చెందిన మహిళలు శనివారం సాయంకాలం బతుకమ్మలతో బయలు దేరారు.మండలంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాలు కొనసాగాయి. ఆయా గ్రామ పంచాయతీల్లో జీపీ సిబ్బంది ఏర్పాట్లను చేపట్టారు.



కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం తథ్యం

- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-నర్సింహులపేట

కెసిఆర్ మూడోసారి హ్యాట్రిక్ సాధించడం తథ్యమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి ఇటీవల బైపాస్ సర్జరీ అనంతరం ఇంటికి చేరుకున్న సందర్భంగా నివాసానికి చేరుకుని పరామర్శించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు రెడ్యానాయక్ అని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో అసంతృప్తులు లేరని, అందరం ఒకతాటిపై నిలబడి రెడ్యా గెలుపు కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్మినేని రవీందర్, గున్నేపల్లి సర్పంచ్ వెంకటనారాయణ గౌడ్, నాయకులు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,ఖాజా మియా, రవీందర్, రాము గౌడ్, నల్ల ఆంజనేయులు, గుగులోత్ కీమా, సతీష్ పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శ

నవతెలంగాణ-తొర్రూరు రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బూరుగు సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్, తొర్రూరు జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి సభ్యుడు తమ్మెర వీరభద్రరావు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్తూరు రమేష్, కొత్తూరు బ్రహ్మయ్య, తీగల సంజీవరెడ్డి, బూరుగు వెంకన్న గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బంగారు తెలంగాణలో బతుకుల మీద ఆటల

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెల్లి సతీష్

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో అక్టోబర్ 14న ప్రవళిక మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె ఆత్మహత్య ముట్టడికి ప్రభుత్వ హత్యానని కెసిఆర్‌కు ఎన్నికల సన్నద్ధంపై ఉన్న శ్రద్ధ పరీక్షల నిర్వహణపై లేకపోయానని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెల్లి సతీష్, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ బైరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ప్రవళికకు శ్రద్ధాంజలి ఘటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కురెల్లి సతీష్ మాట్లాడుతూ అసమర్థ పాలనలో కొలువులకే కొట్లాడి బలవుతున్న నిరుద్యోగులు ఎందరోఅని రాచరికపు అవినీతి ముసుగులో మీరు ఆడే వికృత క్రీడకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి శివాజీ, కిసాన్ సేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటం మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందు బ్లాక్ ,కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు పడాల కుమార్, జిల్లా నాయకులు బాబురావు, ఇనుగుర్తి పట్టణ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, దేవులపల్లి వెంకన్న, అయ్యగారి పెల్లి అధ్యక్షులు మామిడి జనార్ధన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భానోత్ సూర్య, ముప్పారం అధ్యక్షులు కామినే సురేష్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, గండు అజయ్ గౌడ్,కొంతం రాములు, పరుపాటి రవీందర్ రెడ్డి ,ఎండి సలీం భాష, చేట్టబోయిన యాకన్న, కుంచాల రమేష్, గుజ్జునూరి వినోద్, చిన్నాల వెంకన్న, ఏర్పుల నరసింహ, పిట్టల నరేష్ ,కార్పోతుల నరేష్, గాడి పెల్లి బుచ్చయ్య, గుర్రం శివకృష్ణ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని జామ తండా గ్రామపంచాయతీ పరిధిలో గడపగడపకు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించినట్లు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్ యువజన కాంగ్రెస్ మహబూబాద్ నియోజకవర్గ కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్ తెలిపారు. శనివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు జామ తండా, బ్రాహ్మణ కొత్తపల్లిలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జిల్లా యాకయ్య యూత్ కార్యదర్శి పిడుగు రాము ముదిరాజ్ సంఘం కార్యదర్శి పొట్ట కార్ల యాకన్న బిక్షపతి వీరన్న లక్ష్మణ్ రవి శ్రీనివాస్ బద్రు నరేష్ నిమ్మ యాకు వెంకన్న బోడు దయాకర్ లచ్చిరాం సీతారాం రవి శ్రీకాంత్ సాగర్ బన్ను ముఖేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం అక్టోబర్ 15, 2023 www.navatelangana.com

విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

రానున్న శీతాకాలం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ చేపట్టిన విశ్వ రూప మహా పాదయాత్రకు మద్దతుగా చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఓదెలు మాట్లాడుతూ గత ద శాబ్దా లుగా మాదిగలకు జరుగుతున్న అన్యాయాలకు న్యాయం జరగాలంటే ఏబి సిడి వర్గీకరణ తోనే సాధ్యమవుతుందన్నారు. మందకృష్ణ మాదిగ చేపట్టిన మహా పాదయాత్రకు సంఘీభావంగా మొగుళ్ళపల్లి మండల కేంద్రం నుంచి చిట్యాల మండలం మీదుగా నవాబుపేట సుబ్బక్కపల్లె టేకుమట్ల మండల కేంద్రం వరకు చేరుకుంటుందని ఆయన చెప్పారు. విశ్వరూప మహాపాదయాత్రకు మండలంలోని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎలకటి రాజు, పర్లపల్లి కుమార్, జేరి పోతుల ఓదెలు, ఐలయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని లేబర్ రూమ్. ఐపి రూమ్. ల్యాబ్ టెక్నీషియన్ రూమ్. డెలివరీ రిజిస్ట్రేషన్స్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది ప్రతిరోజూ విధులకు రావాలని కోరారు. సబ్ సెంటర్లకు వెళ్లే ఏఎన్ఎంలు వారి సబ్ సెంటర్లకు వెళ్లి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రస్తుత సీజనల్ వ్యాధుల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దోమలు ఈగలు వాలిన ఆహారం తినవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి: ఎమ్మెల్యే సీతక్క

- పార్టీలో చేరిన ఇతర పార్టీల ప్రజలు నాయకులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండల వ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం మండలంలోని పస్రా, చల్వాయి గ్రామాల నుండి సుమారు 200 మంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ కండువా కప్పి సభ్యులను ఘనంగా వేదిక మీద పార్టీలోకి ఆహ్వానించింది. మండలం లోని చల్వాయి, పస్రా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డిల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి. ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క హాజరై వివిధ కుల సంఘాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు, ఆశీర్వదించాలని, ప్రజా సమస్యల్లో నిత్యం పోరాటం చేస్తూ, ప్రజల కష్టాలను తీర్చాలని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడి కరోనా కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందిస్తూ, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానన్నారు. ప్రతి క్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తూ ఉన్నానని, అలాగే ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన కూడా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని, ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం నాటకాలాడుతూ మోసం చెయ్యడానికి వస్తున్నారన్నారు. కరోనా సమయంలో కాని, వరదల సమయంలో కాని, వడ్ల కొనుగోలు విషయంలో కానీ ఏ రోజు ప్రజల్లోకి రాని నేతలు ఈ రోజు వచ్చి ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గృహలక్ష్మి పథకం కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్య, దళితులకు 3ఎకరాల భూమి ఇస్తా అని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశారన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు, పంట రుణాలు, లక్ష రూపాయల రుణమాఫి, ఫీజ్ రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ప్రాజెక్టులు, కల్వర్టులు, పాఠశాలలు, కళాశాలలు అన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ నా తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు. ఈ రోజు వివిధ కుల సంఘాల నుండి 200 కుటుంబాలకు పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ పోరాటాలలో భాగం అయినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

అగ్రకుల మనువాద హిందుత్వ బ్రాహ్మణ పార్టీలను ఓడించండి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో అగ్రకుల మనవాద హిందుత్వ బ్రాహ్మణ పార్టీలను ఓడించి సీపీయూఎస్ఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సీపీయూ ఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి పగడాల కోదండ అన్నారు శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశానికి సీపీయూఎస్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న అధ్యక్షతన వహించగా కేంద్ర కమిటి కార్యదర్శి పగడాల కోదండ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత 10 ఏళ్ళుగా దేశంలో బీజేపీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి వాళ్ళు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. నల్లధనం తేస్తానని ప్రతి పౌరుడి ఖాతాలో రూ.10 లక్షలు జమ చేస్తామన్న మోడి. దళిత సీఎం నుండి కేజీ టూ పీజీ నిర్బంధ విద్య, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, బీసీ బంధు, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇలా అనేక మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను నిలువున దోపిడీ చేసిన బీఆర్ఎస్. మరోసారి ప్రజలను మోసం చేయుటకు అధికార దాహంతో ఎన్నికల్లోకి వస్తుందని ప్రజలు ఇలాంటి పార్టీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం సీపీయూఎస్ ఐ పార్టీ అభ్యర్థులను 9 నియోజకవర్గాల్లో మొదటి జాబితాను ప్రకటించారు. ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా చుంచు దేవయ్య, పాలకుర్తి మాచర్ల శ్రీనివాస్ గౌడ్, భూపాలపల్లి వావిలాల లక్ష్మణ్, నాగర్ కర్నూల్ మిద్దె రాములు, పరకాల బొమ్మకంటి విజయ, సూర్యాపేట మట్టపెల్లి లింగయ్య, తుంగతుర్తి ఎర్ర సత్యం, కరీంనగర్ నంగునూరి ఎల్లన్న, మహబూబాబాద్ భూక్యా శ్రీనివాస్‌లను ప్రకటించారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణకు అతిపెద్ద పండుగ అయిన దసరా పండుగ కు ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ జి లక్ష్మీనారాయణ కోరారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులను నడుపుతుందన్నారు. దీనిలో భాగంగా భూపాలపల్లి బస్ డిపో అదనంగా సుమారు 30 బస్సులను హనుమకొండ, హైదరాబాద్ గోదావరిఖని రూట్లో కొనసాగుతాయన్నారు. పండుగ సందర్భంగా ప్రయాణికులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 21 నుండి 23 వరకు, అదేవిధంగా 28 నుండి 30వ తేదీ వరకు ఆర్టీసీలో ప్రయాణించిన ప్రయాణికులు టికెట్ వెనుక పేరు ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్ లో ఉన్న బాక్స్ ల వేయాలని సూచించారు. ఈనెల 31న ప్రయాణికుల సమక్షంలో లక్కీ డ్రా ఐదుగురు మహిళలను, ఐదుగురు పురుషులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన మొత్తం పదిమందికి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆరు గ్యారంటీలు మా బాధ్యత

నవతెలంగాణ-మహాముత్తారం



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత మాదే అంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహ ముత్తారం మండలంలోని రెడ్డిపల్లి లో కాంగ్రెస్ నాయకులు గడప గడపకు ప్రచారం చేశారు.శనివారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండలం రెడ్డి పల్లి గ్రామంలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు.రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని, ఆ ఆరోగ్యారెంటులను వివరించారు... ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పక్కల సడవలి,పీసీసీ బెల్లంకొండ కిష్టయ్య, లింగమల్ల దుర్గయ్య, సడవలి, మాజీ జెడ్పిటిసి మడిపల్లి సమ్మయ్య, యూత్ అధ్యక్షులు వంశీ నాయక్, రామోజీ, అట్టెం రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రవళికది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్యనే

నవతెలంగాణ-మహాముత్తారం

ప్రవళికది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య నే అని ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్ అన్నారు. శనివారం మహాముత్తారం లో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లోని అశోక్ నగర్ బృందావన్ హాస్టల్ లో నిరుద్యోగ విద్యార్థినీ ప్రవళిక మృతి చాలా బాధాకరమని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ బోర్డు. టిఎస్పీఎస్సీ వైఫల్యం వల్ల,ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగల ఆత్మహత్యలు.ప్రవళిక ది ఆత్మహత్య కాదు ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య గా మేము భావిస్తున్నామన్నారు. ప్రభుత్వం తన కుటుంబానికి రూ.కోటి రూపాయలు ఎక్స్‌గేషియ్ ప్రకటించాలని, ప్రవళిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, తక్షణమే పరీక్షల తేదీలను ప్రకటించాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

- కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్న నాగజ్యోతి

నవతెలంగాణ-గోవిందరావుపేట



బీఆర్ ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మండలంలోని చల్వాయి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. శనివారం ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ కార్యకర్తలను నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ రైతుల పదివేళ్ళు మట్టిలో పనిచేస్తేనే మనందరికీ అయిదు వేళ్ళు నోటిలోకి వెళ్తాయి. తెలంగాణ ప్రభుత్వం తెచ్చుకున్న తర్వాత కరెంటు కొరత కూడా లేకుండా జరిగిందన్నారు.అదేవిధంగా ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, డబుల్ బెడ్ రూం ఇళ్ళు, కేసీఆర్ కిట్ వంటి పథకాలు కూడా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అమలవుతున్నాయన్నారు. ఇన్ని పథకాలను అమలు చేయడం కేసీఆర్ కే సాధ్యం. ఇంకా ఎవరికి చేతకాదు.రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ. 12,000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది.బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, బోదకాలు బాధితులు, కిడ్నీ పేషెంట్లకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే 57 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ రూ. 2016 ఇస్తున్నారన్నారు.పక్కనే ఉన్న మహారాష్ట్ర లో ఎనభై సంవత్సరాలు దాటితేనే పెన్షన్, అది కూడా వెయ్యి రూపాయలు మాత్రమే. కర్ణాటక లో ఆరు వందలు, గుజరాత్ లో వెయ్యి రూపాయలు మాత్రమే.యావత్ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ద్వారా లక్షా నూటపదహారు రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన కేసీఆర్ మాత్రమే నన్నారు. రాబోయే ఎన్నికల్లో ములుగు జిల్లాలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలు నన్ను ఆశీర్వదించాలని గెలిపిస్తే మరింత అభివద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోచల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణ చందర్ ఆధ్వర్యంలో సాగంగా ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, గోవిందరావుపేట ఇంచార్జ్ సమ్మ రావు, ములుగు జిల్లా రైతు కోఆర్డినేటర్ పళ్ళ బుచ్చయ్య, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి తుమ్మల హరిబాబు, గోవిందరావుపేట రైతు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పధ్విరాజ్ ఊట్ల గోవిందరావుపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్, బి సురేందర్ గౌడ్, ఎంపీటీసీ ఏ శ్రీనివాస్ రావు, చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, భూ రెడ్డి మధు అధికార ప్రతినిధి, చుక్క గట్టయ్య ఉపాధ్యక్షులు, తొలి మలిదశ గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చందూలాల్, వి.నాగరాజు, ఎస్ కష్టారావు, ఎస్.దేవేందర్ రావు మండల్ నాయకులు, ఎ.హనుమంతురావు ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు డి.సంజీవ, మోహన్, గోవిందరావుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్, పస్రా గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, రేండ్ల శ్రీనివాస్ మండల్ నాయకులు, సత్తుభద్రయ్య, మహేందర్, బొల్లం ప్రసాద్, బి.ఓదెలు, కొండి రమేష్ ఉపాధ్యక్షులు, ఎస్.యాకోబు, జి రఘు, పి భద్రయ్య, ఆర్ మల్లేష్, పి స్వామి, బి.లింగయ్య, ఆర్ హనుమంతు, ఐలేని, వెంకన్న, కే.రవి, మహిళలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాలు, వివిధ సంఘాల నాయకులు, యూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడమే మా లక్ష్యం: ఎస్పీ



నవతెలంగాణ-ములుగు

స్వేచ్ఛ, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడమే మా లక్ష్యమని జిల్లా ఎస్పి గౌష్ ఆలం తెలిపారు.స్వేచ్ఛ, నిష్పక్షపాతకంగా ఎన్నికలను నిర్వహించడంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన కార్యాచరణను వివరించడానికి జిల్లా ఎస్పి కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల క్రితమే ఎన్నికలకు సంబంధించి జిల్లా పోలీస్ అధికారులతో 8 సార్లు సమావేశాలు నిర్వహించడం జరిగిందని, జిల్లా సరిహద్దు రాష్ట్రం చతిస్గడ్ రాష్ట్రంలో గల బీజాపూర్ జిల్లాతో సుమారు 100 కిలోమీటర్లు అంతర్ రాష్ట్ర సరిహద్దు కలిగి ఉన్నందున జిల్లా ఎస్పి స్థాయిలో రెండు సార్లు అంతర్ రాష్ట్ర సమావేశాలు జరిగాయని అలాగే సబ్ డివిజన్ అధికారి, స్టేషన్ హౌస్ అధికారి స్థాయిలో కూడా పలు సమావేశాలు జరిగాయని తెలిపారు.ఎన్నికల సందర్భంగా 2 అంతరాష్ట్ర చెక్పోస్టులను 5 అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లను ప్రస్తుతం ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా డ్రగ్స్,మద్యం, నగదు, విలువైన లోహాల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని తెలిపారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అక్టోబర్ 9న వెలువడినందున వాటి మార్గదర్శకాలు చాలా కఠినంగా ఉంటాయని,అతిక్రమిస్తే కేసులు నమోదు చేయబడతాయని ఎవరైనా అతిక్రమించినట్టు తెలిస్తే వారు సువిధ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచబడతాయని లేదా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చునని ఎస్పి తెలిపారు. ఎస్పి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మార్గదర్శకాలను మీడియాకు వివరిస్తూ ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి ఉంటుందని మావోయిస్ట్ ల హాని ఉన్న కొన్ని ప్రాంతాలలో సూర్యాస్తమయం తర్వాత ప్రచారం చేయరాదని పోలీస్ శాఖ వారు ఇచ్చిన మార్గదర్శకాలను మాత్రమే పాటించాలని దీనికి నోడల్ ఆఫీసర్ గా డిఎస్పి రవీందర్ మావోయిస్టు సంబంధిత అనుమతులకై ఓఎస్డి ఉంటారని తెలిపారు. స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడంలో భాగంగా పోలింగ్ స్టేషన్స్ వారీగా కఠినత్వాన్ని అంచనా వేయడం జరిగిందని దానికి అనుగుణంగా ప్రజలలో మనోధైర్యాన్ని నింపేలా సిఆర్పిఎఫ్ ప్రత్యేక బలగాలతో రూట్ మార్చ్ ఫ్లాగ్ మార్చ్ పెట్రోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. ఆధారాలు లేకుండా 50 వేలకు పైగా నగదు కలిగి ఉండి పట్టుబడితే సీజ్ చేస్తామని, ఆధారాలతో గ్రీవెన్స్ కమిటీలో నిరూపిస్తే వారి డబ్బులు వారికి తిరిగి ఇచ్చే అవకాశం ఉందనితెలిపారు.మరి ముఖ్యంగా ఎస్పి మీడియా మిత్రులకు విజ్ఞప్తి చేస్తూ ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో అసత్య వార్తలు వచ్చినప్పుడు ముందుగా పోలీస్ వారిచే వివరణ తీసుకొని ప్రచురించవలసిందిగా కోరారు. ఎన్నికలు సమీపిస్తున్నందున 1100 లీటర్ల ఐడి మద్యాన్ని స్వాధినపరుచుకున్నామని, రౌడీ షీట్ సస్పెక్ట్ షీట్ ఉన్న 760 మందిలో 250 మందిని ఇప్పటికే బైండోవర్ చేశామని తెలియజేస్తూ ఎన్నికలను స్వేచ్ఛ, నిష్పక్షపాత ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నామని దానికి అనుగుణంగా సంసిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

కొత్తగూడలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

- రాంపూర్ సర్పంచ్ ఈసా స్వామి, జంగవాని గూడెం ఉప సర్పంచ్ కంచర్ల శ్రీనివాసచారిలు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ- ములుగు



నియోజకవర్గంలోని కొత్తగూడ మండలంలోని రాంపూర్ సర్పంచ్ ఈసా స్వామి, జంగవారి గూడెం ఉప సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ చారి కాంగ్రెస్ పార్టీని విడి బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. 2 వేల మంది ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సర్పంచ్ ఈసా స్వామి , ఉప సర్పంచ్ కంచర్ల శ్రీనివాస చారీలు బిఆర్ఎస్ లో చేరిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క ద్వంద వైఖరితోనే బీఆర్ఎస్ లో చేరామని, కొత్తగూడలో కాంగ్రెస్ పార్టీ కి ఊహించని విధంగా భారీ స్థాయిలో ఎదురు దెబ్బ తగిలింటున్నారు. కొత్తగూడ మండలంలో ఇద్దరు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సర్పంచ్ ఈసా స్వామి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ చారీలు శనివారం బీఆర్ఎస్ ములుగు ఎన్నికల ఇంచార్జ్ సతీష్ రెడ్డి నేతత్వంలో ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామ సర్పంచ్ ఈసా స్వామి మీడియా తో మాట్లాడారు. స్వార్థపూరిత రాజకీయాలు, ద్వంద వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసింది శున్యమఅన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వం లో నే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ఆడపిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ ఖారే శనివారం కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్ఛాలను అందజేశారు. అనంతరం వారు పలు అంశాలపై చర్చించారు.

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి, ఓఎస్డి, ఏఎస్పి

నవతెలంగాణ- ములుగు

ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ కమిషనర్ కార్యాలయంలో జిల్లా ఎస్పి గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొద్దిసేపు ఎన్నికల నియమ నిబంధనల గురించి చర్చించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామంలో గుడుంబా, బెల్టుషాపులపై సమాచారం మేరకు కాటారం ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 30 లీటర్ల నాటుసారాయి, మూడు, బైర్లు, నాలుగు కోటర్లు,1300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లుగా సిఐ ప్రశాంతి తెలిపారు గుడుంబా, బెల్టు షాపులు నిర్వహిస్తున్న, నలుగురిపై కేసులు నమోదు చేసినట్లుగా తెలిపారు. అక్రమంగా గుడుంబా, అక్రమంగా మద్యం నిల్వలు ఉంచితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూతో యువకుడు మృతి

నవతెలంగాణ-మహాముత్తారం

మహా ముత్తారం మండల కేంద్ర నికి చెందిన అజ్మీరా భాస్కర్ నాయక్ డెంగ్యూ తో మృతి చెందారు. గత వారం రోజుల నుండి డెంగ్యూ వ్యాధి తీవ్రతరం ఎక్కువ కావడంతో హన్మకొండ ఆతర్వాత హైదరాబాద్ సోమాజిగూడ , యశోద హాస్పిటల్ కి తరలించి చికిత్స అందించారు. వారం రోజులపాటు చికిత్స అందించగా రోజుకు సుమారు రూ.రెండు లక్షలు వైద్యానికి కాగా అయినా బ్రతకలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు భార్య ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

నేడు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-మల్హర్ రావు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి కార్యాలయంలో నేడు ఆదివారం బిసి జెఏసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల దృష్ట్యా భూపాలపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాల మీద చర్చించుకోవడానికి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈసమావేశానికి మేధావులు, కవులు ,కళాకారులు, రచయితలు, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారులు, జర్నలిస్టులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా బిసి సంఘము ఇంచార్జి విజయగిరి సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు

నాయకులను తన్ని తరమండి.

- బీజేపీ కి మద్దతు ఇస్తున్న బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పండి
- వెంకటాపురంవాజేడు ఏరియా కమిటీ పేరుతో కరపత్రాలు
- వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు

నవతెలంగాణ-వెంకటాపురం


వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

ఓట్ల కోసం మీదగ్గరకు వస్తున్న నాయకులను విద్యార్థి,ఆదివాసీ, కార్మికుల, దళితులకు, విద్యార్థులకు, రైతులకు, మైనారిటీలకు ప్రభుత్వం చేసిందేమీతో నిలదీసి తన్ని తరమాలని వెంక టాపురం-వాజేడు ఏరియా కమిటి "(మావోయిస్టు) పేరుతో కరపత్రాలు శనివారం వాట్సాప్ గ్రూపుల్లో దర్శన మిచ్చాయి. ప్రభుత్వాలను ప్రశ్నించినా,హక్కులు అడిగినా పాలకులు కుట్రపూరితంగా మావోయిస్ట్, నక్సాలైట్ అంటూ దేశద్రోహం మోపుతున్నారని పేర్కొన్నారు. దేశద్రోహ చట్టాలను రద్దు చేయాలని జైళ్లలో పెట్టిన ఉద్యమ కారులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిస్కారం అయ్యే వరకు ఎన్నికలు బహిష్కరించాలన్నారు. మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని ఉర్దూ భాషను రెండవ భాషగా గుర్తించాలని డిమాండ్ చేశారు. భూమిలేని వారికి భూమి కేటాయించాలన్నారు. కౌలురైతులకు ఋణమాఫీ వర్తింప చేయలన్నారు. రైతు బంధు పేరట ప్రజాధనాన్ని భూస్వాములకు కట్ట పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో మిగులు,బంజరు భూములను వ్యవసాయ కూలీలకు పంచి పెట్టాలన్నారు. ఆదివాసీ లకు స్వయం ప్రతిపత్తి కల్పించాలన్నారు. జల్.జంగిల్.జమీన్ పై అధికారాన్ని పూర్తిగా ఆదివాసీల కు వర్తింపచేయలన్నారు. పేసా,1/70 చట్టాన్ని,జీవో నెంబర్ 3 ని అమలు చేయాలన్నారు. హరితాహారం పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి వెల్లగొట్టడం పై నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు.కేజీ టూ పీజీ ఉచిత విద్య అందించాలన్నారు. పాఠశాలల్లో వసతులు కల్పించాలని కోరారు. కార్పొరేట్ విద్యను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలల ను పు నారోద్ద రించాలని గ్రామాల్లోకు వచ్చిన రాజకీయనాయకులను నిలదీయాలని వాజేడు-వెంకటాపురం మావోయిస్టు వెంకటాపురం కమిటీ పేరటి కరపత్రాలు వాట్సాప్ గ్రూపుల్లో దర్శన మిచ్చాయి.

ఎస్‌జిఎఫ్ క్రీడలకు ఎంపికైన మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు వరంగల్ లో జరిగిన జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలలో పాల్గొన్న మైనారిటీ కళాశాల విద్యార్థులు వివిధ క్రీడలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. క్రికెట్ విభాగంలో అబ్దుల్ ఫైసల్, మణికంఠ, రాజేష్ , ఖోఖోలో అబ్దుల్ రెహమాన్, చెస్ లో యశ్వంత్ రెడ్డి, రెజ్లింగ్ లో సలీం పాషా , సాఫ్ట్ బాల్ లో అఫ్రోజ్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. కాగా శనివారం మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ గోపి, ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ జి.శేఖర్, కళాశాల పీఈటి ఎస్కే గౌస్ అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.



ఆట ఏదైనా.. అదరగొట్టే ప్రతిభ

నవతెలంగాణ-మహాముత్తారం



గ్రామీణ ప్రాంతాల్లో చదువుతోపాటు ఏఆటల్లోనైనా అదరగొట్టే ప్రతిభ కనబరుస్తూ ఆరితేరుతున్నారు. ఇటీవల జరిగిన ఐటీడీఏ ఏటూరునాగరం పరిధిలోని భూపాలపల్లి డివిజనల్ స్థాయి క్రీడోత్సవాలు గిరిజన ఆశ్రమ పాఠశాల మేడిపల్లిలో నిర్వహించగా గిరిజన ఆశ్రమ పాఠశాల మాదారం విద్యార్థులు క్రీడా ఉత్సవాల్లో అండర్ 14 అండ్ 17 ఇయర్స్ కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్ ,క్యారం ,చెస్, అథ్లెటిక్స్ లో ప్రథమ బహుమతితో పాటు ఓవరాల్ ఛాంపియన్షిప్ పొందారు. వీరికి భూపాలపల్లి ఏసీఎం ఓ రవిశంకర్ వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల మాదారం ప్రధానోపాధ్యాయులు శివరాజం, డిప్యూటీ వార్డెన్ రమేష్, పిడి జితేందర్ నాయక్, మహేష్ ,రాజు నాయక్ , రాజు విశ్వనాథం, మణికుమార్ ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను శనివారం పెద్ద ఎత్తున మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు మండల కేంద్రంలో శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం. రెడ్డి గుడి వద్దకు మహిళలు భారీ సంఖ్యలో చేరుకొని ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు మహిళలు బతుకమ్మ ఆడేందుకు డిజిపే సౌండ్ బాక్స్ లు పెట్టడంతో మహిళలు బతుకమ్మ ఆటపాటలతో కోలాటాలతో సంబరాలు జరుపుకున్నారు.

సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా



నవతెలంగాణ-గోవిందరావుపేట

పసర రాంపూర్ ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షునిగా సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆ సంఘం నూతన అధ్యక్షుడు జిట్టబోయిన రమేష్ అన్నారు. శనివారం మండలంలోని పసర రాంపూర్ గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముదిరాజు కుల సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా, జుట్టబోయిన రమేష్ ఉపాధ్యక్షుడు దండు రామచందర్ ప్రధాన కార్యదర్శి గడ్డం సాయి సహాయ కార్యదర్శి ఏల కవిత కోశాధికారి మునిగాల వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీ సభ్యులు ముదిరాజ్ సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ కులం ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పట్ల అదేవిధంగా కులములో పేదవారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. అన్ని రంగాల్లో సంఘాన్ని ముందుకు తీసుకుపోయి ఇతర సంఘాలకు స్ఫూర్తిగా నిలిచే విధంగా సమైక్యంగా పరిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గడ్డం సాయి, మునిగాల వినయ్, ఏల కవిత, పొన్నబోయిన భద్రయ్య, గొడుగు అశోక్, ఒద్దుల సాయి, ఓరుగంటి మల్లికార్జున్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగిని ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే

నవతెలంగాణ- ములుగు



ప్రవళిక మతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆమె ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనేనని, కేసీఆర్ కు ఎన్నికల సన్నద్ధంపై ఉన్న శ్రద్ధ , పరీక్షల నిర్వహణపై లేకపాయేనని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ అన్నారు. శనివారం సాగర్ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి హైదరాబాద్ అశోక్ నగర్ హాస్టల్ లో మరణించిన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజి పల్లే కు చెందిన నిరుద్యోగిని ప్రవళిక మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, టిఎస్పిఎస్సి లో జరుగుతున్న అవకతవకల మూలన, పరీక్షలు రద్దు చేయడం పోటీపడి రాసిన పరీక్షలు గ్రూప్ 1 పరీక్షలు 2సార్లు రద్దు చేయడం, గ్రూప్ 4 లాంటి రిజల్ట్ రాకపోవడం, గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయడం ప్రభుత్వ నిర్లక్ష్యం మూలాన దొడ్డి దారిన ఉద్యోగాలు చేతులు మారుతున్నాయనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న ప్రవళికకు తగిన న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. చనిపోయిన ప్రవళిక కు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి నిరుద్యోగులు సిద్ధం కావాలని కుమ్మరి సాగర్ అన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రవేశ పెట్టాలని పాదయాత్ర



నవతెలంగాణ-దెస్క్

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ మేరకు శనివారం కాటారం మండలంలోని నస్తూర్ పల్లి నుండి పాదయాత్ర ని ప్రారంభించారు.మాదిగల కోర్కైనా ఎస్సీ వర్గీకరణ ను వెంటనే చేయాలనీ పార్లమెంట్ లో వెంటనే బిల్లు ని ప్రవేశపెట్టాలని ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు.రాబోయే కాలంలో మాదిగల చేతిలో బీజేపీ పార్టీ కి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమం లో కాటారం సబ్ డివిజన్ ఎంఎస్పీ ఇంచార్జి చంద్రగిరి అశోక్,భూపాలపల్లి నియోజకవర్గ ఎంఎస్పీ ఇంచార్జి గాజుల భిక్షపతి మాదిగ, మలహార్ మండల ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కేశారపు నరేష్ మాదిగ,నాయకులు మంతెన రాకేష్ మాదిగ, శేఖర్, అరవింద్, శ్రీధర్ లు పాల్గొన్నారు.

16న కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దెస్క్



సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 16న కాటారం మండల కేంద్రమైన గారెపల్లి బిఎల్ఎం గార్డెన్ లో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెమునూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంథని శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు. మండలంలోని కాంగ్రెస్, యూత్, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అనుబంధ సంఘాల నాయకులు , వార్డు మెంబర్ నుంచి మొదలుకొని వివిధ కమిటీల చైర్మన్లు సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేయూత

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన సెంగెం మల్లీశ్వరి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటనను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు దష్టికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆమెను హన్మకొండలోని శ్రీనివాస పినాకిల్ ప్రయివేటు ఆసుపత్రికి పంపించి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. దురదష్టవశాత్తు ఆమె శనివారం చనిపోయింది. ఆసుపత్రిలో భారీగా బిల్లులు వేయడంతో ఎమ్మెల్యే ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి రూ.1.20 లక్షలు మాఫీ చేయించి చేయుతనిచ్చారు. ఇందుకు మతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బతుకమ్మ అట పాటలతో సందడిగా మారిన ములుగు

● ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతీ

నవతెలంగాణ-ములుగు

బతుకమ్మ ఆటపాటలతో ములుగు పట్టణం శనివారం సందడిగా మారింది. ఈ సందర్భంగా ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి జిల్లా ఆడపడుచులకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగజ్యోతి మాట్లాడుతూ తీరొక్క రకాల పూలు అన్నిటిని ఏకం చేసి ఒక రూపంగా రూపుదిద్దడం మన తెలుగింటి ఆడపడుచుల ప్రతీక అని చెప్పారు.తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా ఒక్కో రోజు ఒక్కో పేరుతో మన సంప్రదాయానికి ప్రతీక గా నిలిచిందన్నారు. ఉయ్యాల పాటలతో, ఆటలతో నిర్వహించడం అందరితో కలసి పాల్గొనడం చాలా ఆనందంగా వుందని అన్నారు.అనంతరం ములుగు ప్రజలకు,బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు



అందరికి ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్, మండల నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం విపక్షాల శవరాజకీయాలు సిగ్గుచేటు: తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి

నవతెలంగాణ -ములుగు



ఓట్ల కోసం ప్రతిపక్షాలు శవరాజకీయాలు చేయడం సిగ్గుచేటని రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సతీష్ రెడ్డి మాట్లాడుతూ మంచి భవిష్యత్తు ఉన్న బిడ్డ మరణం బాధాకరం. కానీ.. ప్రతిపక్ష నాయకులు రోడ్ల మీదకొచ్చి రచ్చ చేసే ముందు కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. పరీక్షలు వాయిదా వేయాలని ధర్నాలు చేసిందెవరు, పరీక్షలు వాయిదా వేయాలని టిఎస్పిఎస్సి ని ముట్టడించిందెవరు ప్రశ్నించారు. పరీక్షలు వాయిదా వేయాలని క్యాంపెయిన్ నడిపిన మాజీ ఐపీఎస్ ఎవరు, పరీక్షలు వాయిదా వేయాలని కథనాలు ప్రసారం చేసిన మీడియా ఎవరిది అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికలున్నాయని పరీక్షలు రద్దు చేస్తే దాన్నీ కూడా సర్కారుకు ఆపాదించి రాజకీయం చేస్తున్నదెవరు, ఎలక్షన్ కోడ్ లో ఎలాంటి పోటీ పరీక్షలు నిర్వహించే పరిస్థితి ఉండదని తెలిసి కూడా ఈ కుటిల రాజకీయం మీ ఓట్ల కోసమే కదా. అందుకే మరణానికి కారణం ఏంటో కూడా పూర్తిగా తెలియకుండానే.. రాబందుల్లా అక్కడ వాలిపోయారు. తమ బిడ్డ చావుని రాజకీయం చేయొద్దని తల్లిదండ్రులు వేడుకున్నా, వారి కన్నీరు చూసి కూడా మీ నీచమైన రాజకీయాలు ఆపలేదు. ఒక పార్టీని మించి మరో పార్టీ ఏదో ఘనకార్యం చేసినట్టు అక్కడకు చేరి రాత్రంతా డ్రామా నడిపించారు. పసిబిడ్డల శవాల మీద రాజకీయం మీకు కొత్తేం కాదు కదా, శవం కనబడగానే రాబంధులలా వాలిపోవడం మీకు వెన్నతో పెట్టిన విద్య అని తెలుసు, అబద్ధం వేగంగా వ్యాప్తి చెందొచ్చు గాక. కానీ నిజం నిలకడ మీద తెలుస్తుంది. మీ నీచ రాజకీయాలు ప్రజలకు అర్థమైన రోజున మీ బతుకులు ఏమౌతాయో అర్థం చేసుకోండి. ఇలాంటివి జరిగినప్పుడు మరో బిడ్డ ఇలా చేసుకోకుండా మనోధైర్యాన్ని నింపేలా మాట్లాడండి. వారి తల్లిదండ్రులకు కాస్త సాంత్వన చేకూర్చేలా పనులు చేయండి. అంతేకానీ వారి బాధను రెట్టింపు చేసి, అనంతవాయువుల్లో కలిసిన బిడ్డల ఆత్మకు శాంతి లేకుండా చేయకండి ఆయన కోరారు.

పూల పండుగ ప్రారంభం



● ఆటపాటలతో మహిళలు, యువతులు సందడి



పూల పండుగకు వేళాయే..

● ఎన్నికలతో అధికారికంగా నిర్వహణకు బ్రేక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర, సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దం పట్టే పూల పండుగకు వేళాయే.ఎంగిలి పూల బతుకమ్మ శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించారు.తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో రకరకాల పిండి వంటలతో గౌరి దేవిని పూజించడం ఆనవాయితీ.అడపడుచులందరూ ఒకేచోట చేరి,ప్రకతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడేదే బతుకమ్మలను తరువాత వాటిని అందుబాటులో ఉన్న చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేస్తారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైయ్యే పూల పండుగ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి.

● బతుకమ్మ అంటే

బతుకమ్మ అంటే పూలతో కూడిన అమరిక అని అర్థం.వివిధ రకాల పూలతో కొన్ని వరసలు పెరుస్తారు.మధ్యలో పసుపుతో బొడ్డెమ్మను చేస్తారు.బొడ్డెమ్మను కొందరు దుర్గామాతగా కొలుస్తారు.బతుకు అంటే తెలుగులో జీవించే లేదా జీవితం, అమ్మ అంటే తల్లి అర్థం రెండు అర్థాలు కలిసేలా బతుకమ్మ అని అంటారు.

● తొమ్మిది రోజులు ఇలా

బతుకమ్మ వెడులల్లో భాగంగా తొలి రోజు ఎంగిలి పూలు, రెండవ రోజు అటుకుల, మూడవ రోజు ముద్ద పప్పు, నాలుగోవ రోజు నాన బియ్యం, ఐదోవరోజు అట్ల, అరవరోజు అలిగిన,ఎడవరోజు వేపకాయల, ఎనిమిదో రోజు వెన్నెముద్దల, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ పేరిట ఉత్సవాలు జరుగుతాయి.

● ఎన్నికలతో అధికారికంగా నిర్వహణకు బ్రేక్...

2014 తెలంగాణ ఆవిర్భావం తరువాత రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించింది.అప్పటి నుంచి ప్రభుత్వ పరంగా జిల్లా అధికారులు అధికారికంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.కానీ ఈ ఏడాది ఎన్నికల కోస్ రావడంతో అధికారిక సంబరాలకు బ్రేక్ పడింది.

● జిల్లా వ్యాప్తంగా మహిళల సంబరాలు..

భూపాలపల్లి:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిగా నిలిచే పూల పండుగకు వేళయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లో నీ గ్రామాలలో మహిళలు బతుకమ్మలను పేర్చి శనివారం రాత్రి కూడలిలా వద్ద ఆటపాటలతో పూజించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలు ప్రారంభమయ్యాయి. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. మొదటిరోజు ఎంగిలి పూలతో మొదలు కానున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఈ వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా జరుపుకోనున్నారు. బతుకమ్మ సంబురాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు ప్రతిరోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీయువకులు పాల్గొన్నారు.చివరిరోజును సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు. తొమ్మిది రోజుల్లో రోజుకో పేరుతో ఈ బతుకమ్మను పూజిస్తారు. రోజుల్లో రోజుకో పేరుతో ఈ బతుకమ్మను పూజిస్తారు.తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు.. ఎంగిలి పూల బతుకమ్మ మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.. అటుకుల బతుకమ్మ : ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.. ముద్దపప్పు బతుకమ్మ : ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు. నానే బియ్యం బతుకమ్మ : నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.

కరెంటు లేక రైతు గోస..ఎండుతున్న వరి పంటలు

● విద్యుత్‌ను పునరుద్ధరించండి రైతుల వేడుకోలు

నవతెలంగాణ-చిట్యాల

విద్యుత్ స్తంభాలు వేయండి కరెంటు పునరుద్ధరించండి తమ పంట పొలాలు కాపాడండి రైతులు ఎంత మొరపెట్టుకున్నా విద్యుత్ అధికారులు మాత్రం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పంటలు ఎండిపోవడానికి మూల కారణం అధికారులేనని రైతులు ఆరోపిస్తున్నారు గత రెండు నెలల క్రితం భారీ వర్షాల కారణంగా చలివాగు వరద తాకిడికి విద్యుత్ పోల్స్ ఎక్కడికక్కడ పడిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయి రెండు నెలలు కావస్తున్నా అధికారులు పాలకులు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని మండలంలోని ఎల్లేటి రామయ్య పల్లె గ్రామ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతు జగన్, కనుకుల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ చలివాగు ప్రాంత సమీపంలో ఉన్న సుమారు 1000 ఎకరాల వరకు వరి సాగు వరద తాకిడికి ఇసుకమేటలు వేసి సారవంతమైన భూమి పూర్తిగా వరదల్లో కలిసిపోయిందని తెలిపారు. కొంతమేరకు చిన్న సన్న కారు రైతులు తిండిగింజల కోసం రెండు మూడు ఎకరాల వరి పంటను సాగు చేసుకుంటూ ఉన్నారు. వరద తాకిడికి పడిపోయిన విద్యుత్ పోల్స్‌ను తొందరగా పునరుద్ధరించి రైతులకు విద్యుత్ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్, విద్యుత్తు అధికారులు ప్రభుత్వ ఆదేశాలు లెక్కచేయకుండా రైతుల పట్ల శాపంగా మారాలని రైతులు ఆరోపిస్తున్నారు. భారీ వర్షాలు పోయి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ విద్యుత్ పునరుద్ధరించలేదని దీంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని





రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు

చేతికొచ్చిన పంట ఎండిపోతుందని పట్టించుకోవలసిన పాలకులు, విద్యుత్ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ పునరుద్ధరిస్తే తమ పంట పొలాలు కాపాడుకుంటామని రైతులు వేడుకుంటున్నారు.రైతులు అంజిరెడ్డి, మల్లారెడ్డి, శనిగరం కొమురయ్యలు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు కరెంటు ఇస్తేనే తమ పంటలు పండుతాయని లేనిచో పంటలు ఎండిపోతాయని తీవ్ర నష్టం వాటిల్లుతుందని తినడానికి తిండి గింజలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని తెలిపారు విద్యుత్ అధికారులు తమ గోడు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు నివ్వాలని రైతులు వేడుకుంటున్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని అంకుశాపూర్ గ్రామానికి చెందిన దానవేని రాజ్ కుమార్ అనే యువకుడు(23) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం దానవేని లింగమూర్తి, రమ దంపతులకు ఒక కూతురు, కుమారుడు సంతానం. కాగా లింగమూర్తి గత 15 నెలల క్రితం గుండె పోటుతో మృతి చెందడం జరిగింది. తండ్రి మృతి చెందినప్పటి నుండి తన తల్లితో వ్యవసాయ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడన్నారు. ఈనెల 11న తల్లితో గొడవపడి తమ చేనులో ఉన్న గడ్డి మందును తాగడం జరిగిందన్నారు. చికిత్స నిమిత్తం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అదే రోజు రాత్రి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో అడ్మిట్ కావడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి సుమారుగా 10 గంటలకు మృతి చెందినట్లు వారు తెలిపారు. కాగా మృతుడి తల్లి రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



నవతెలంగాణ-దెస్క్

కాటారం మండలం గంగారం గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారంతో కాటారం ఎస్ఐ అభినవ్, ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ ఆధ్వర్యంలో ఇళ్లల్లో తనిఖీ చేసి గుడుంబా 18 లీటర్లు, బెల్లం పానకం 600 లీటర్లు గుర్తించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు చేపట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, ఎవరైనా గుడుంబా తయారుచేసిన, అమ్మిన ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. నిష్పక్షపాతంగా ఎన్నికలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్సై ప్రసాద్, ఎక్సైజ్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం అన్నారంసూరారం గ్రామలోశనివారం ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించిన జయశంకర్ జిల్లా డీసీసీ ఉప అధ్యక్షులు, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ళ దుర్గయ్య సూరారం ఎంపీటీసీమడక తిరుమల ప్రతాపరెడ్డికాంగ్రెస్ అధ్యక్షులురమేష్ రెడ్డి మాజీసర్పంచ్ మల్లయ్యకాంగ్రెస్ నాయకులు తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. అన్నారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించడం, రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యోత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలో పలు కుటుంబాలని యువనేత దుద్దిళ్ళ శ్రీనుబాబు శనివారం పరామర్శించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబోద్దిన్ౌ యాక్సిడెంట్ కాగా వారిని, బండారి మల్లక్క అజ్మత్ హుస్సేన్ లను పరామర్శించారు. .ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

వైభవంగా ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలో ఆడిపాడిన మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ ప్రారంభం శనివారం మహిళలు సందడి చేశారు. మండలంలోపలు గ్రామాలలో బతుకమ్మలతో తరలివచ్చి బతుకమ్మ పాటలు పాడారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా పోలీసులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. చిన్నారులు, మహిళలతో సందడి నెలకొంది. ఉయ్యాల, బతుకమ్మ పాటలు, డీజే పాటలతో మహాదేవపూర్ బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా రామాలయం వద్ద దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మట్టెవాడ

పోతన నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో అంతర్గత మెయింటెనెన్స్ కారణంగా నేడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం కలుగ నుంది. సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా వరంగల్ ఎంజీఎం ఏరియా, మట్టేవాడ, బట్టల బజార్,వరంగల్ చౌరస్తా, పాపయ్యపేట చమన్, రంగంపేట, రామన్నపేట, హంటర్ రోడ్డు, సంతోషి మాత కాలనీ ఏరియాలలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని డిఈ మల్లికార్జున్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

హసన్‌పర్తి : మండలంలోని చింతగట్టు సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామా లకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతగట్టు సబ్ స్టేషన్ పరిధి లోని కేసీ క్యాంపు, నారాయణ నగర్, ఎర్రగట్టుగుట్ట, కిట్స్ కళాశాల ఏరియా, హసన్‌పర్తి, రామారం, భీమారం, చింతగట్టు, కొమటిపల్లి గ్రామాల్లో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు. విద్యుత్‌కు అంతరాయం కలిగించే వివిధ లైన్ క్లి యరెన్స్ పనుల నిర్వహణ కోసం, మేయింటెనెన్స్ కోసం విద్యుత్ సర ఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.

వరంగల్ పోలీసు కమిషనర్‌ను కలిసిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పోలీసు కమిషనర్ అంబ ర్ కిశోర్ ఝూను హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కలెక్టర్ వరంగల్ పోలీసు క మిషనరేట్‌కు వచ్చిపోలీసు కమిషనర్‌కు పూలమొక్కనందించి మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీసు కమిషనర్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా ని ర్వ హించడానికి అధికార యంత్రాంగం కృషి చేయాలని సీపీ కోరారు.

ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి





నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో అసమర్థ అవినీతికర పాలన వల్ల రోజురోజుకు నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ కు చెందిన ప్రవల్లిక హైదరాబాదులోని హాస్టల్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. టిఎస్ పిఎస్సీ నిర్వాకం వలన పరీక్షలు వాయిదా పడడం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. తక్షణమే టీఎస్ పి ఎస్ సి రద్దు చేయలన్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలు గానే భావించాలన్నారు. ప్రవల్లిక ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలన్నారు. అనేక పోరాటాలతో త్యాగాలతో బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలోఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి రావడానికి ప్రభుత్వ నేరపూరితమైన అవినీతికర విధానాలే కారణమన్నారు. నిరుద్యోగ యువతీయువకులు ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ఉద్యోగాల సాధనకు సంఘటితంగా పోరాడాలన్నారు. ప్రవల్లిక కుటుంబాని కి 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మూడు ఎకరాల భూమి ఇవ్వడంతోపాటు అన్నివిధాల ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

హనుమకొండ చౌరస్తా : గ్రూప్-1 పేపర్ లీకేజీ, రెండు సార్లు గ్రూప్-1 పేపర్ రద్దు కావడం వల్ల గ్రూప్-2 పేపర్ వాయిదా వేయడం వల్ల నిరాశకు లోనై ఆత్మహత్య చేసుకుంది.ఇది ముమ్మాటికీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రభుత్వ హత్య,దానిని నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం..ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలి కోటి రూపాయల ఎక్సగ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలిప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలని వారి గ్రామంలో నిరసన తెలియచేస్తున్న కె.యూ జె.ఏ.సి ఓ.యూ జె.ఏ.సి నాయకులు తిరుపతి యాదవ్ గుగులోతు రాజు నాయక్, విజయ్ ఖన్నా, వెంకట్ రెడ్డి, బండిగా రాకేష్ ల పై బి.ఆర్.యస్ గుండాల మరియు పోలీసుల దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడి చేసిన బిఆర్ యస్ గుండాల పై కేసులు పెట్టాలి. అదే విధంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలిఈ కార్యక్రమంలో బి.సి విధ్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరెగంటి నాగరాజు,కాంగ్రెస్ పార్టీ పరకాల టికెట్ ఆశవహుడు సోల్తీ కిరణ్ గౌడ్,బి.యస్.ఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్,బి.సి విధ్యార్థి సంఘం కె.యూ అధ్యక్షుడు మధుగౌడ్, నాయకులు సాయిరాం, శ్రీకాంత్, వెంకటేష్, గణేష్, అనిల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష పార్టీ నాయకుల అడ్డగింత

సుబేదారి : టిఎస్పిఎస్సి పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతిపత్రం అందించడానికి వెళుతున్న అఖిలపక్ష పార్టీల నాయకులను పోలీసులు అడ్డుకున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ టిఎస్పిఎస్సిపై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారని అన్నారు. టిఎస్పిఎస్సి నిర్లక్ష్యంపై అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళుతుండగా పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడం జరిగింది. వినతి పత్రాన్ని గేటుకు పెట్టడం జరిగిందని వారు తెలిపారు. ప్రజలందరూ విద్యార్థులకు, యువతకు మద్దతుగా నిలవాలని అన్నర్ ప్రస్తుత బోర్డు చైర్మన్ తో సహా టిఎస్పిఎస్సి సభ్యులను తొలగించి చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులని నియమించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని డి ఎస్ సి పోస్టుల సంఖ్యను ముఖ్యమంత్రి అసెంబ్లీ లో ప్రకటించిన విధంగా 13500 కు పెంచాలని (బ్యాక్ లాగ్ పోస్టులు కాకుండా అదనంగా), పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన అభ్యర్థులకు మూడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి, పరకాల నియోజకవర్గ బాధ్యులు ఇనగాల వెంకట్రామిరెడ్డి, అఖిలపక్ష నాయకులు అప్పారావు, మేకల రవి, కరే బిక్షపతి, టీడీపీ, బిఎస్పి, సిపిఎం పార్టీల నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, రహీమున్నిస్సా బేగం, రాహుల్ రెడ్డి, పల్లకొండ సతీష్ పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

హనుమకొండ : శుక్రవారం రాత్రి హైదరాబాద్ అశోక్ నగర్ లో ఆత్మహత్య చేసుకొని మరణించిన మర్రి ప్రవళిక మతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆమె మతిపై సమగ్ర విచారణ జరుపాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం హనుమకొండ జిల్లా కమిటి డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ తో కలిసి ప్రకటన విడుదల చేశారు. ప్రవళిక మతికి సంతాపం తెలిపారు. ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన మర్రి లింగయ్య యాదవ్ వ్యవసాయం చేసుకుంటూ కష్టపడి ప్రవళికను చదివించాడు. ప్రవళిక గ్రూప్-2 పోటీ పరీక్షల కోసం నెలల తరబడి ఫీజులు కడుతూ, అనేకఇబ్బందుల మధ్య హైద రాబాదోని అశోక్ నగర్ హాస్టల్లో ఉంటూ ప్రిపేర్ అవుతోంది. గ్రూప్ 2 పరీక్ష మరోసారి వాయిదా పడటంతో ప్రవళిక మనస్తా పానికి గురై ఆత్మహత్య చేసుకుందని ఆమె ఆత్మహత్యకి సంబం ధించి సూసైడ్ నోటు లభించినప్పటికీ అందులో ప్రవళిక ఆత్మహ త్యకు గల కారణాలపై స్పష్టత లేదని అన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి విషయాన్ని పక్కదారి పట్టించకుండా ప్రవళిక మతిపట్ల సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించి నిజానిజాలు నిగ్గు తేల్చాలని అప్పటి వరకు పోలీసుల ప్రచారం ఆపాలని డిమాండ్ చేశారు .ప్రవళిక కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి అలాగే 20 లక్షల ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలి లేకుంటే ఎన్నికల్లో ప్రజలు, నిరుద్యోగులు, గొల్లకురుమలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ప్రవళికది ప్రభుత్వ హత్యనే

ఎన్జీవోస్ కాలనీ : హైదరాబాద్, అశోక్ నగర్ లో శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న దుగ్గొండి మండలం, బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన ప్రవలిక ఆత్మహత్య పై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి స్పందించి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగుల కొలువుల కోసం కొట్లాడుతూ ఉద్యమ కాలంలో సుమారు విలువైన 10ఏళ్ల కాలం ఉద్యమంలో కోల్పోయినారు తెలంగాణ వచ్చాక అయినా నిరుద్యోగుల కల సాకారం అవుతుందేమో అనుకుంటే కెసిఆర్ పాలనలో కన్నవారికి కడుపుకోత మిగిల్చి ఆత్మబలిదానాలు చేసుకోవడమే శరణ్యం అవుతుందన్నారు. గడించిన పదేళ్లలో కెసిఆర్ మాటలు నమ్మిన నిరుద్యోగ యువత తీవ్రంగా మోసపోయారు అన్నారు. గతంలో ఎందరో నిరుద్యోగులు కన్నవారి కలను నిజం చెయ్యలేక, ఉద్యోగాలు రాక, కోచింగ్ ల కోసం చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడ్డారు అన్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ కు చెందిన సునీల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పుడు ఇదే ప్రాంతానికి చెందిన ప్రవాలిక ఆత్మహత్య చేసుకుంది అన్నారు. ఒకనాడు ఉద్యమానికి ఊపిరూదిన ఈ నేల నుండే తిరుగుబాటు బావుటా ఎగురవేయాలి అని నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ కోసం అమరులైన అమరవీరుల కళలు నెరవేరాలన్నా, నిరుద్యోగ అమరుల ఆత్మ శాంతించాలన్నా కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. మళ్ళీ కెసిఆర్ కనుక సీఎం అయితే కోచింగ్ సెంటర్లు మార్చురీ గదుల్లా మారిపోతాయి అని ఉద్యోగాల కోసం ఇన్నాళ్లు చదువుకున్న యువత దుబాయ్, మస్కట్ లో వలస కూలీలు అవ్వక తప్పదు అన్నారు. ఏ మాత్రం వేమరపాటు ప్రదర్శించకుండా ప్రభుత్వాన్ని గద్దె దించాలి అన్నారు. ఈ నిరుద్యోగ ఉద్యమ తిరుగుబాటుకు ఓరుగల్లే నాయకత్వం వహించాలి అని పిలుపునిచ్చారు.

ప్రవళికది ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

ఆత్మకూర్ : ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి గ్రూప్ పరీక్షలు రాసిన కూడా ఉద్యోగం రాక ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుగ్గొండి మండలం బికాజిపేట గ్రామానికి చెందిన ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వ నైతిక బాధ్యత వహించి మృతురాలి కుటుంబానికి 50లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.గత చరిత్రలో లేనివిధంగా గ్రూప్ఎగ్జామ్స్ లీకేజీలు ఎట్లా అవుతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి బడుగు బలహీన వర్గాల ఓట్లతో అందలమెక్కిన నేతలు పదేళ్ల అయినా ఊరుకొక ఉద్యోగం ఇవ్వలేదన్నారు. ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాన్ని సాధించి తనను కన్న తల్లిదండ్రుల కళ నెరవేర్చడంతో పాటు వారిని ఎంతో సంతోష పెట్టాలనుకున్న ప్రవళిక కలలు అడియాశలు చేసిందని నిరుద్యోగుల గోస తాకి టిఆర్ఎస్ ప్రభుత్వం భూస్థాపితం అవుతుందన్నారు.

తెలంగాణ ప్రజలారా..నిరుద్యోగ యువత ఇప్పటికైనా కళ్ళు తెరవండి మళ్ళీ మాయమాటల మోసకారి హామీలు ఇచ్చేందుకు గ్రామాల్లోకి వస్తున్నారు.వారిని తన్ని తరిమి కొడితేనే ప్రవళిక ఆత్మ శాంతిస్తుందన్నారు. విద్యార్థులపై పోలీసుల జులూమ్ ఎంతవరకు సమంజసని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న టిఆర్ఎస్ పార్టీని లేకుండా చేస్తేనే ప్రజలకు ఉపాధి,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు.

ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

శాయంపేట : గ్రూప్-2 అభ్యర్థిని మర్రి ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని బి ఎస్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా బికాజిపల్లి గ్రామానికి చెందిన మర్రి ప్రవళిక హైదరాబాదులోని అశోక్ నగర్ హాస్టల్లో ఉంటూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, టిఎస్పిఎస్‌సి ఇచ్చిన నోటిఫికేషన్ వాయిదా వేయడం మూలంగా నిరాశ నిస్పృహలకు లోనై సూసైడ్ నోట్ రాసుకొని ఆత్మహత్య చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవళిక మరణానికి కారణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వందేనని అన్నారు. టీఎస్పీఎస్సీ తప్పిదాల మూలంగా యావత్ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ విద్యార్థులకు, అనేకమంది నిరుద్యోగులు కలత చెంది చనిపోతున్నారని వాపోయారు. ఇప్పటివరకు టీఎస్పీఎస్సీ రిలీజ్ చేసిన నోటిఫికేషన్ ఒక్కటి కూడా సరైన పద్ధతిలో ముందుకు వెళ్లలేదని, ఎప్పుడూ ఏదో ఒక సమస్యతో నోటిఫికేషన్స్ వాయిదా పడడం, రద్దు అవడం జరిగిందని అన్నా రు. నిరుద్యోగులు అప్పులు చేసి డబ్బు తెచ్చుకుని ఒక పూట తిని తినక పోటీపరీక్షలకు ప్రిపేర్ అవుతూ, వారు కన్నా కలలు సాధించుకోవడానికి శ్రమిస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, టిఎస్పిఎస్సి నియంత దోరణితో వ్యవహరిస్తూ అనేక తప్పిదాలు చేస్తూ, నిరుద్యోగుల మానసిక స్థితిపై ప్రభావం చూపే విధంగా వ్యవహరిస్తూ వారి చావుకు కారణం అవుతున్నారని అన్నారు. ప్రవళికతో పాటు ఎంతోమంది నిరుద్యోగులను పొట్టన పెట్టుకొన్న టి ఎస్ పి ఎస్ సి కి, రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ప్రవళిక కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా నిరుద్యోగ విద్యార్థులు తమ హక్కులు సాధించే దిశగా పోరాటం చేయాలి అంతేగాని ఆత్మహత్యలు చేసుకోవడం మంచి పరిణామం కాదని, ఆత్మహత్యలు పరిష్కారం చూపవని తెలిపారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమిస్తూ అనుకున్నది సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్పీఎస్సీ బోర్డు కు తగిన గుణపాఠం చెప్పాలని తెలియజేశారు.

పర్వతగిరి : హైదరాబాద్ అశోక్ నగరంలోని బందావన్ హాస్టల్లో గ్రూప్ 2. పరీక్షలను ప్రభుత్వం వాయిదా వేయడంతో మనసు కలత చెంది ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ప్రభుత్వమే ప్రధాన కారకుడైన కేసీఆర్ పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శివల్లందాస్ కుమార్ శనివారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రవళిక ఆత్మహత్య సమాచారం తెలిసిన విద్యార్థులు హాస్టల్ ముందు వేలాది మంది నిరుద్యోగులు ధర్నా చేయడంతో ప్రవళిక సూసైడ్ లెటర్ పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో సూసైడ్ లెటర్ చూపించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు చేసిన లాటిచార్జిని ఖండిస్తున్నామన్నారు.టిఎస్‌పిఎస్‌సి బోర్డు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవళిక కుటుంబానికి రూ.2 కోట్లు ఎక్స్ గ్రేషియా ప్రకటించి కు టుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంఇవ్వవలసిన బాధ్యత ఉందని అన్నారు. ఈ ఆత్మహత్యలు మన సమస్యలకుపరిష్కారం కాదు పోరాడి సమస్యలను సాధించుకోవాలని అన్ని వర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుకుంటున్న యువతీ యువకులను తెలంగాణ రాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని కెసిఆర్ చెప్పిన మాటలు నమ్మారన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు











నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం సుబేదారిలోని ప్రభుత్వ బాలికా సదనం పిల్లలకు పండుగ ప్రాశస్త్యాన్ని వివరించుటకు శనివారం రోజున బాలికా సదనాన్ని సందర్శించి 14తేదీ నుండి 9 రోజులు ఆడుకునే బతుకమ్మ పండుగ గురించి వివరించారు. అనంతరం పిల్లలకు పిండి వంటలను అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బతుకమ్మను పేర్చే విధానం గురించి పిల్లలను అడిగి తెలుసుకొని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అత్మకూర్ : బతుకమ్మ పర్వదినం పురస్కరించుకొని తొలి రోజు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మ బతుకమ్మలను తీసుకొని వచ్చి అందరూ కలిసి ఆటపాటలతో సంబరాలు నిర్వహించుకున్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ముందు ప్రధాన రహదారిపై సర్పంచ్ పర్వతగిరి రాజు విద్యుత్ దీపాలను, రకరకాల బల్బులను ఏర్పాటుతో పాటు మహిళలకు ప్రత్యేకంగా మంచినీళ్లను ఏర్పాటు చేశారు. గ్రామంలోని మహిళలందరూ పిల్లాపాపలతో భారీ ఎత్తున తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.మహిళలు ఆటపాటలతో పులకరించిపోయి సంబరాలు నిర్వహించుకున్నారు. మూడు సంవత్సరాల తర్వాత ఈ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడంతో ఆడబిడ్డలు గ్రామంలోని ప్రజలందరూ భారీ ఎత్తున తరలివచ్చారు.

వేలేరు : తొమ్మిది రోజుల పాటు సాగే పూల ఉత్సవం బతుకమ్మ పండుగ మండలకేంద్రం వేలేరుతో పాటు వివిధ గ్రామాలల్లో శనివారం ప్రారంభమైంది. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వేలేరు సర్పంచి కాయిత మాధవ రెడ్డి, సర్పంచులు దర్మారెడ్డి, రాజిరెడ్డి, రవిందర్, రమేశ్, మోహన్, రాజేశ్, గూడ కవిత- రాజ్ కుమార్, మార్క మల్లిక- రాజు, సందెల పరమేశ్వరి - మొగిలి, అంజమ్మ, తదితర ప్రజాప్రతినిధుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదేశాలకు బతుకమ్మలను తీసుకువచ్చి ఆడిపాడారు. ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిదిరోజులపాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ప్రకతిలో లభించే ప్రతి పువ్వు ఏరికోరి తెచ్చి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడతారు. ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వారికి వంత పాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. పిత అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ, అదే సమయంలో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు చేసుకుంటారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల మహిళలు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

దామెర : శనివారము తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను మండలంలోని దామెర, ఒగ్లాపూర్, దమ్మనపేట, వెంకటాపూర్, పసరుగొండ మొదలైన అన్ని గ్రామాలలో సంబరాలు అంబరాన్ని అంటాయి సంప్రదాయం ఉట్టిపడేలా పిల్లలు పెద్దలని తేడా లేకుండా మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆయా గ్రామాల్లోని దేవాలయాలు గ్రామపంచాయతీలు కేటాయించిన స్థలాలలో పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మలతోతరలివచ్చి ఆడి పాడి ఘనంగా జరుపుకున్నారు.

హసన్‌పర్తి : మండల కేంద్రంలోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రంగురంగు పూలను సేకరించి పేర్చిన బతకమ్మలతో అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరై సంబురాలు జరుపుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సెంటర్లలో బతుకమ్మ ఆటపాటలతో నృత్యాలు చేస్తూ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మేకల భాగ్యలక్ష్మీ, ఉమామహేశ్వరి, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.